

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## చిత్తూరు తిరుపతి

సోమవారం 11 ఆగస్టు 2025

పేజీలు 12


# బాలాయపల్లిలో.. బెల్టుషాపుల జోరు




- పల్లెల్లో బెల్ట్‌పై కొరవడిన నిఘా..!
- వీధివీధినా బెల్ట్ షాపులు..
- మత్తులో జోగుతున్న పల్లెలు
- కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా అమ్మకాలు
- పెడదారి పడుతున్న యువత
- పచ్చని సంసారాలను పాడు చేస్తున్న మద్యం
- ప్రతి గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం
- గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
- పట్టీ పట్టనట్లుగా అధికారుల తీరు
- మద్యం సరఫరా చేసే దుకాణాలపై చర్యలు శూన్యం



**బాలాయపల్లి , మేజర్ న్యూస్:** బాలాయపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో మద్యం బెల్టుషాపులు విచ్చలవిడిగా వెలిశాయి. గుడి, బడి, నివాస ప్రాంతాలనే తేడా లేకుండా బెల్టుషాపుల ద్వారా యథేచ్ఛగా మద్యం విక్రయా లు కొనసాగుతున్నాయి. ఎక్సేంజ్ కనుసన్నల్లోనే బెల్టుషాపుల హవా కొనసాగుతోందని విమర్శలు వెల్లువెత్తున్నాయి. మండలం లోని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దందా జోరు పెరుగుతున్నది. ప్రతీ గ్రామానికో మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో తెలియదు కానీ, వీధికొక బెల్ట్ షాప్ ఉంటుందంటే అతిశయోక్తి కాదు.కూటమి ప్రభుత్వ పాలనలో మండలంలో మద్యం ఏరులై పారుతుంది. రోడ్లపైనే గ్రామాల మధ్యలో,గ్లాసులు గలగలలాడుతున్నాయి. వందల సంఖ్యలో వెలసిన బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం అమ్మకాలను విపరీతంగా పెంచారు. దాదాపుగా అన్ని రకరకాల బ్రాండ్లు అందుబాటులోకి వచ్చాయి .

మిగతా4లో..


# దహనక్రియలు



కీ॥శే॥ శ్రీమతి గుడుపల్లి అరుణమ్మ గారు
(భర్త లేట్ శ్రీ గుడుపల్లి రామక్రిష్ణా రెడ్డి )

జననం 26-04-1945

మరణం 10-08-2025

కుటుంబ అభ్యున్నతికి మీరు చేసిన కృషి అసమాన్యం ...
మీరు పంచిన ప్రేమానురాగాలు, సేవానిరతి ఎన్నటికీ మరువలేనివి ...
మీరు లేని లోటు ఎన్నటికి తీరనిది. మీ మధురస్మృతులను స్మరించుకుంటూ ...
మీ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటూ ... భాష్పాంజలి ఘటిస్తున్నాము.

వీరి **దహనక్రియలు** 11-08-2025వ తేది సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు **తిరుపతి, కరకంబాడి రోడ్డు వద్దనున్న గోవింద దామం** నందు జరుగునని తెలియజేయడమైనది.

శోకతప్త హృదయాలతో ...

కుమారుడు : **గుడుపల్లి భానుప్రకాష్ రెడ్డి**
తి.తి.దే. పాలకమండలి సభ్యులు, తిరుపతి | బి.జె.పి. రాష్ట్ర అధికార ప్రతినిధి
మరియు **కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు**





5 లో

### చిత్తూరు మైనార్టీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్

# వేధింపుల నుండి కాపాడండి..

- పాఠశాలలో జరిగే విషయాలు బయట చెప్పితే ఇంటికి పంపుతాను.. ప్రిన్సిపల్ హెచ్చరిక
- ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేక పాఠశాలకు దీర్ఘకాలిక సెలవుల్లో సిబ్బంది

- దళిత ఉపాధ్యాయురాలిపై కులవిక్షత
- ఉపాధ్యాయురాలికి వాచ్ డ్యూటీ
- ప్రిన్సిపాల్ భర్త పాఠశాలలో పెత్తనం
- 5నెలలకు ఒకసారి జీతం
- అవస్థల్లో ఉపాధ్యాయురాలు
- మైనార్టీ విద్యార్థులకు కుంటుబడుతున్న చదువులు
- టీచర్లు, విద్యార్థినులపై ప్రిన్సిపాల్ అసభ్యకర ప్రవర్తన
- దిక్కుతోచని స్థితిలో విద్యార్థినులు, టీచర్లు
- విద్యార్థినులతో వెట్టిచాకిరీ పనులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- ధర్నాకు సన్నద్ధమవుతున్న ఉపాధ్యాయులు
- ముఖ్యమంత్రికి ఫిర్యాదు..?

# భాను ప్రకాష్‌రెడ్డికి మాతృవియోగం..

8 లో..



## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం గాండ్ల మిట్ట కూడలి వద్ద మండలంలో ఉన్న కల్లుగీత కార్మికులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ఈడిగ సంఘం నాయకులు తంబయ్య, వేలయుగం, మోహన్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ నాగేశ్వరరాజు, తిరుమలనాద్, రాజశేఖర్ రాజా గోవింద్ స్వామి నటరాజ్ రవి యాదవ్, రాధాకృష్ణ యాదవ్ హేమంత్ నటరాజ్ పాల్గొన్నారు.

## నేడు విద్యార్థి సంఘాల నిరసన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యార్థి సంఘాలపై ప్రభుత్వం విధించిన ఆంక్షల నేపథ్యంలో జిల్లాలోని సుమారు 12 విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టనున్నారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలోనికి విద్యార్థి సంఘాల నాయకులకు అనుమతి లేదంటూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన విషయం విదితమే. ఇందులో భాగంగా తిరుపతి టౌన్ క్లబ్ వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా హక్కును కాలరాస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంత్రులు నారా లోకేష్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయనున్నారు.

## ఆడి కృత్తిక సంబంధించి గోడపత్రిక ఆవిష్కరణ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయం వద్ద కూటమి నాయకుల సంఘీభావంతో ఆలయ అధికారి కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఆడికృత్తిక ఉత్సవాలలో భాగంగా ఆలయంలో బోడ పత్రికను గోడ పత్రిక మరియు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. శ్రీ శ్రీ శ్రీ సుబ్రమణ్య స్వామి వారి ఉత్సవాలు ఈనెల ఆగస్టు 14 వ తారీకున అంకురార్పణం మరియు ధ్వజ రోహణంతో ప్రారంభమై, 15, 16, 17, 18 తేదీలలో భరణి, ఆడికృత్తిక మహా కుంభాభిషేకం, తెప్పోత్సవం, గ్రామోత్సవం దృశ్య శోభనోపేతంగా నిర్వహించడం జరుగుతుంది. సుందరమైన ప్రదేశంలో శిఖరం పై వెలసిన స్వామి వారు ఆలయం మరో తిరుత్తనిగా పేరుగాంచిన ఈ ఆలయానికి ఈ సంవత్సరం ప్రత్యేకంగా ప్రభుత్వ సెలవులు ఉండడంతో వచ్చే భక్తుల సంఖ్య దాదాపుగా పాతిక వేల నుండి 30 వేల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్న కారణంగా దానికి తగిన విధంగా కట్టు దిట్టమైన ఏర్పాట్లు, వసతులు మరియు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని ఆలయ కమిటీ మరియు ఆలయ అధికారి కృష్ణ నాయక్ తెలిపారు.

# ఘనంగా వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ మీటింగ్




**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** ఆదివారం స్థానిక యూత్ హాస్టల్ నందు వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 302 క్యాబినెట్ సమావేశం వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ డా.రవిరాజు,గవర్నర్ రావిళ్ల మాధవనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ డా.రవి రాజు మాట్లాడుతూ నడకతో నడత అలవడు తుందని, మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేందుకు నడక దోహదపడుతుందని తెలిపారు. తరువాత రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 302 క్యాబినెట్ సమావేశం తిరుపతిలో జరగడం చాల ఆనందంగా ఉందని రాయలసీమ మరియు తమిళనాడు, కర్ణాటక నుంచి వాకర్స్ సభ్యులు సమావేశానికి హాజరై తమ సేవా కార్యక్రమాల వివరాలను పొందుపరచడం బాగుందని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమలోని 45 వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శి, కోశాధికారులు పాల్గొని వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులచే రాబోయే కాలంలో తమ విధులను తెలుసుకొని వాకర్స్ మరింత సేవ చేసేందుకు నడుం బిగిస్తామని తెలిపారు. తరువాత నారాయణాద్రి హాస్పిటల్ వారు వాకర్స్ సంఘాలకు బీపీ తెలిపే సుమారు 2000 రూపాయల విలువ గల మీటర్‌ను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ డా.రవిరాజు, రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, గవర్నర్ రావిళ్ల మాధవనాయుడు,ఎలెక్ట్ గవర్నర్ రామచంద్రరెడ్డి,కోనేటి రవిరాజు, మనోహరన్, వినాయగం, వేణుగోపాల్ రాజు, ప్రతాప్, మునికృష్ణ, గోపిప్రసాద్, హోస్ట్ క్లబ్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, కార్యదర్శి చంద్ర, డిప్యూటీ గవర్నర్ శాంతి నాదార్, బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలి

### శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాల పంపిణీ




**రేణిగుంట, మేజర్ న్యూస్:** ప్రతి మహిళ స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని ఏకం యుఎస్ఏ వాలంటీర్ శ్రీలోచన ఆకాంక్షించారు. రేణిగుంట మండలం పద్మానగర్ లో ఏకం వారి ఆర్థిక సహకారంతో సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 25 మంది మహిళలకు మూడు నెలల పాటు టైలరింగ్ లో శిక్షణను అందించి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ సంవత్సరం మరింత మందికి శిక్షణ ఇస్తాము అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో కుమారి దివిజ మాట్లాడుతూ ఏకం యూఎస్ఏలో మహిళలు అందరూ ఏదో ఒక్క పని చేసి దాని ద్వారా వచ్చిన ఆదాయంను పేద మహిళల కోసం ఖర్చు పెడుతుంది అని తెలుపుతూ మహిళలు అందరూ కూడా ఈ శిక్షణను పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. సిర్డ్ సంస్థ ప్రధాన కార్యదర్శి మరుపూరి హేమశేఖర్ మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కోసం ఈ శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. అని ఏకం యూఎస్ఏ వారి సహకారంతో మున్ముందు మరింత మంది మహిళలకు శిక్షణలు సిర్డ్ సంస్థ ద్వారా ఇస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభూవర్ధన్, సిర్డ్ సంస్థ కో ఆర్డినేటర్ తేజోవతి, హరిబాబు, శిక్షకురాలు మంజుల మహిళలు పాల్గొన్నారు.

### 16న ఎస్వీ గోసంరక్షణశాలలో

## గోకులాష్టమి వేడుకలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టిటిడి శ్రీవేంకటేశ్వర గోసంరక్షణశాలలో ఆగస్టు 16వ తేదీన గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. గోసంరక్షణశాలలో గోపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు. గోకుల నందనుడు, బృందావన విహారి, ద్వాపరయుగ పురుషుడైన శ్రీకృష్ణ భగవానుని జన్మదిన మహోత్సవాన్ని గోకులాష్టమిగా నిర్వహించడం హైందవ సంప్రదాయం. సనాతన హిందూ ధర్మ ప్రచారమే ప్రధాన లక్ష్యంగా స్వీకరించిన టిటిడి హిందువుల అతిముఖ్యమైన పండుగలలో ఒకటైన జన్మాష్టమి వేడుకలను తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహించనుంది. గోశాలకు విచ్చేసే భక్తులు గోశాలలో బెల్లం, బియ్యం, పశుగ్రాసాన్ని భక్తులు స్వయంగా పశువులకు తినిపించే అవకాశాన్ని టిటిడి కల్పిస్తోంది. ఉదయం 5 నుండి 10.30 గంటల వేణుగానం, తిరుమల వేదపాఠశాల విద్యార్థులచే వేదపారాయణం, టిటిడి దాససాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజనలు, కోలాటాలు నిర్వహిస్తారు. ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో గోపూజ, వేణుగోపాలస్వామి హారతి నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీ వేణుగోపాలస్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు. సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హరికథ కార్యక్రమం నిర్వహించనున్నారు.

# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఆదివారం స్థానిక తిరుమల బైపాస్ రోడ్ కొర్లగుంట, సంజీవ్ గాంధీ కాలనీలోని శ్రీబాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నందు భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు మల్ల కుప్పశేఖర్‌కు ఆత్మీయ సత్కారం యూనియన్ ఫౌండర్ తంగవేలు మేస్త్రి ఆధ్వర్యంలో జరిగింది. తంగవేలు మాట్లాడుతూ..తమ యూనియన్ అధ్యక్షుడైన మల్ల కుప్పం శేఖర్‌కు బిజెపిపార్టీలో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవి రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం భాజపా ప్రవేశపెట్టిన పలు కార్మిక సంక్షేమ పథకాల గురించి యూనియన్ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అల్లాభక్ష,ప్రధాన కార్యదర్శి రమణ,కార్యదర్శి జగన్నాథ, సీనియర్ ముఖ్య అతిథి మధు యాదవ్,బాలరాజు,నాగేంద్ర కుమార్,మధు,సాయి ప్రసాద్ నాయకులు, దీన దయాలనాయుడు, మునిరాజా,వెంకటరమణ, కృష్ణమూర్తి, చంగల్ రాయలు,హరి, శ్రీను ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## కొండేపాటితో కలిసి పలు కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏ

**గూడూరు, మేజర్‌న్యూస్** తెలుగుదేశం సీనియర్ నాయకులు పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్‌తో కలిసి ఎంఎల్‌ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం నాయుడుపేట పట్టణంలో నూతనంగా ప్రారంభిస్తున్న త్రివేది పారడైస్ ప్రారంభోత్సవంలో పెద్దలు పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్‌తో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఇటీవల కర్రబల్లవోలు గ్రామంలో ఇటీవల విశాఖపట్నం డిజిజి గోపీనాథ్ జెట్టి తండ్రి స్వర్గస్తులైనారు. ఆదివారం డిజి తండ్రి ఉత్తరక్రియలు సందర్భంగా ఆయన కుటుంబాన్ని కొండేపాటి గంగాప్రసాద్, పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ తానంకి నానాజీ, వెంకటగిరి, సూళ్లూరుపేట శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, నెలవల విజయశ్రీలతోపాటు కలిసి పరామర్శించారు.



# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకి పి.ఎస్.మునిరత్నంకు ఆహ్వానం



**కుప్పం, మేజర్ న్యూస్:** ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులు తో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుప్పం ప్యాలెస్ రోడ్ లోని జమీందార్ బంగళా వద్ద ఆగస్టు 16వ తేదీ నుండి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభమై 21 వ తేదీన ఊరు ఎరిగింపు కార్యక్రమంనకు సంబంధించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలను రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ కుప్పం నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు అయిన పి.ఎస్ మునిరత్నంని ఉత్సవ కమిటీ సభ్యులందరూ కలసి ప్రత్యేక అతిథిగా విచ్చేయమని ఆహ్వానించారు. అనంతరం కుప్పం టీడీపీ రూరల్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ కి నాయకులకు కార్యకర్తలకు ఆహ్వానం అందించారు.(16 వ తేదీ కృష్ణాష్టమి వేడుకలు 5 రోజులు పాటు ఉంటుందని చివరి గా 21 వ తేదీ మధ్యాహ్నం 1 గంటలకు లో ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది) అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి – ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ అధ్యక్షులు, సభ్యులు కృష్ణ , ప్రకాష్, కృష్ణారెడ్డి, సర్వనా, రాజ్ కుమార్, కృష్ణమూర్తి, ఇందిరా, వెంకటలక్ష్మి, పూజ, మైత్రి లు పాల్గొన్నారు.

# కురుగొండ సొసైటీ చైర్మన్‌గా డాక్టర్ దార అంకయ్య



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ఓజిలి మండలంలోని కురుగొండ సొసైటీ అధ్యక్షులు గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య నియమితులయ్యారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా డాక్టర్ దార అంకయ్య, సభ్యులుగా అలిమిలి మల్లికార్జున్ రెడ్డి, కొండూరు రవీందర్ రాజులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అలిమిలి మల్లికార్జున్ రెడ్డి మొదటి నుంచి టిడిపిలో చురుగ్గా ఉంటూ ప్రస్తుతం తెలుగు దేశం పార్టీ కోసం అహర్నిశలు పని చేస్తున్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని ఆయన తెలిపారు. మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కురుగొండ సొసైటీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, సులూరు పేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకంతో నాకు ఈ పదవిని అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అలాగే రైతులకు మెరుగైన సేవలు అందిస్తానని తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలకి కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



## టిడిపి నేతకు సన్మానం

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండల కూటమి నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు హరీష్ నాయుడు కు శాలువా కప్పి పూలమాలలు వేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం వాకాడులో అశోక పిల్లర్ సెంటర్ సమీపంలో నెల్లిపూడి గ్రామ కూటమి నాయకుల సమక్షంలో బాణ సంచాలతో పుట్టినరోజు వేడుకలు జరుపుకొని, అక్కడనుండి నెల్లిపూడి గ్రామం వరకు ర్యాలీ చేపడుతూ అభిమానులు కూటమి నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు.



# ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** పెళ్లకూరు మండలంలో ఆదివారం రోజున ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్లో భాగంగా తిరుపతి జిల్లా అధ్యక్షులు బి.మురళీకృష్ణ ఉపాధ్యక్షులు జే.హరి ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో పెళ్లకూరు మండల శాఖ ఎన్నికలు విజయవంతంగా జరిగాయి. పెళ్లకూరు మండల అధ్యక్షులుగా ఇ.మురళి, మండల ప్రధాన కార్యదర్శిగా ఓ. చెంచయ్య, సబ్ కమిటీతో పాటు ఇతర సభ్యులు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఎంపిక చేయడానికి కారణంగా అందరికీ అవకాశాలు కల్పించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ సభ్యులు వెంకటాద్రి , విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి , పూర్వ మండల నాయకులు సుభాష్, గురునాథం, సురేంద్రబాబు, విజయ సాయిలు, మల్లికార్జున, చెంచు రాజా,భాస్కర్, శివ, బాబు, చంద్రశేఖర్, రమణ తదితరులతోపాటు సబ్ కమిటీ మెంబర్లు జయలక్ష్మి, నీరజమ్మ, సుప్రియ, జ్యోతి, చేష్మ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు. ఆదివారం ఎన్నుకోబడిన పెళ్లకూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, సబ్ కమిటీ సభ్యులకు తిరుపతి జిల్లా శాఖ తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపినట్లు అధ్యక్షులు బి మురళీకృష్ణ ,ప్రధాన కార్యదర్శి బి బాలసుబ్రమణ్యం తిరుపతి జిల్లా ఏపీటిఎఫ్ శాఖ పత్రిక ముఖంగా తెలిపింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు



**నాయుడుపేట ,మేజర్ న్యూస్** నూతన వధూవరులైన మానస, మధు రెడ్డి లను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులు ఆశీర్వదించారు. నాయుడుపేట పట్టణం అశోక్ నగర్ లో నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,దేవసేన ల కుమార్తె మానస,మధు రెడ్డిల వివాహ మహోత్సవ16 రోజుల పండుగ కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, పార్థసారథి దంపతులు నూతన వధూవరులైన మానస,మధురెడ్డి లను ఆశీర్వదించారు.

## రోడ్డు ప్రమాదంలో పెన్నేపల్లి వాసి మృతి



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** చిట్టమూరు మండలం మొలకలపూడి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని పెన్నేపల్లి గ్రామానికి చెందిన కోవూరు వెంకటేశ్వర్లు (42) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికులు సమాచారం మేరకు కోవూరు వెంకటేశ్వర్లు భార్య బిడ్డలతో కలిసి గొట్టిప్రోలు కు వెళ్లి తిరిగి స్వగ్రామైన పెన్నెపల్లి కి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చేసుకుంది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఉపయోగపడు మృతి చెందిన సంఘటన ఏర్పేడు వెంకటగిరి ప్రధాన రహదారి పై ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు శ్రీకాళహస్తి మండలం కుంటిపూడి ఎస్సీ కాలనీకి చెందిన నవీన్ 26 ఆపుగునేరి పంచాయతీ పరిధిలోని ఓచేతల పానీయాల కంపెనీలో పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. దుర్గి పేరి కృష్ణం పల్లి గ్రామాల సమీపానికి చేరుకోగానే గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో నవీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## స్మార్ట్ మీటర్లుకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ




**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరులోని పాత బస్టాండ్ లోని టవర్ క్లాక్ సెంటర్లో వామపక్షాల నాయకులు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఆదివారం ఉదయం వామపక్ష పార్టీ ఆద్వర్యంలో ఆదాని స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలపై విద్యుత్ బారాలు-స్మార్ట్ మీటర్లుకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ సంతకాలు సేకరణ, కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఆగస్టు 11వ తేదీ సోమవారం స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా చేపట్టిన ధర్నాను జయప్రదం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, టి వెంకటరామిరెడ్డి, బివి రమణయ్య, అడపాల ప్రసాద్, పామంజి మణి, సుబ్బయ్య, ఏంబేటి చంద్రయ్య, వి భాస్కర్ రెడ్డి, గండికోట మధు, బి చంద్రయ్య, సిపిఐ నాయకులు సిహెచ్ ప్రభాకర్, సివిఆర్ కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ గ్రీవిన్స్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - పార్టీ అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజా గ్రీవిన్స్ పరిష్కారం సమావేశాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు జిల్లా కలక్టర్ డా.ఎన్ వెంకటేశ్వర్లు శ్రీకాళహస్తి పట్టణం పంచాయతి రాజ్ అతిథి గృహంలో నిర్వహించబడుతుందని శ్రీ కాళహస్తి మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అన్నదాత సూఖీభవ పథకం ప్రారంభ కార్యక్రమాన్ని శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు తమ సమస్యలను కలక్టర్,ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని వెళ్లడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే స్పందించి కలక్టర్‌తో మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవిన్ సెల్ కార్యక్రమాన్ని శ్రీ కాళహస్తిలో నిర్వహించాలని కోరారు. అందులో భాగంగా సోమవారం నాడు పబ్లిక్ గ్రీవిన్ సెల్ కార్యక్రమం ఏర్పాటు చేశారని అక్షింతల కృష్ణ యాదవ్ తెలిపారు. గత వైకాపా పాలనలో మండలంలోని రైతులకు తెలియకుండా పెద్దఎత్తున భుములు వారి పేరు నుంచి ఇతరుల పేరుతో ఆన్లైన్ లో మారిపోవడం జరిగింది. కావున శ్రీ కాళహస్తి మండల ప్రజలు, రైతులు విచ్చేసి తమతమ సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవిన్స్ సెల్ కార్యక్రమానికి విచ్చేసి సద్వినియోగం చేసుకొవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ప్రజలు ప్రభుత్వ పథకాలు అందకుండా ఉన్నా మరేదైనా సమస్యలపై వారి ఫిర్యాదులు స్వయంగా అధికారులు స్వీకరించి సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసుకోని పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్ తెలిపారు.

# కురుగొండ సహకార సంఘం డైరెక్టర్‌గా గాలి

## యువనాయకులు అలిమిలి మల్లికార్జున్ రెడ్డి నియామకం



**ఓజిలి,మేజర్ న్యూస్:** ఓజిలి మండలంలోని కురుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ గా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అలిమిలి మల్లికార్జున్ రెడ్డి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అలిమిలి మల్లికార్జున్ రెడ్డి మొదటి నుంచి టిడిపిలో చురుగ్గా ఉంటూ ప్రస్తుతం తెలుగు దేశం పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆయన చేసిన కృషికి గాను ఆయనను నియమించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు మల్లికార్జున్‌రెడ్డి. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎన్నో అవమానాలతో పాటు ఒడిదుడుకులను ఎదుర్కొని టిడిపి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన యువ డైనమిక్ లీడర్ అలిమిలి మల్లికార్జున్ రెడ్డి. పార్టీనీ బలోపేతం చేస్తూ గెలుపు కోసం కష్టపడినందువల్లే అధిష్టానం గుర్తించి అలిమిలి మల్లికార్జున్ రెడ్డికి కురుగొండ సహకార సంఘంలో డైరెక్టర్ స్థానం కల్పించడం పట్ల పలువురు ప్రశంసిస్తున్నారు. పార్టీ అధిష్టానం అప్పుజెప్పిన బాధ్యతను నిబద్ధతతో నిజాయితీగా నిర్వహించి పార్టీకి మంచి పేరు తీసుకుని వస్తానని కురుగొండ సహకార సంఘం నూతన డైరెక్టర్ అలిమిలి మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. నాపై నమ్మకంతో నాకు ఈ పదవిని అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అలాగే రైతులకు మెరుగైన సేవలు అందిస్తానని తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలకి కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# బాలాయపల్లిలో బెల్ట్ షాపుల జోరు

(మొదటి పేజీ తరువాయి)

మండలంలోని నిండలి, కడగుంట, మన్నూరు, అంబల పూడి, వెంకటరెడ్డిపల్లి, మన్నూరు, కాలగండ, పిగిలాం, పల్లిపాడు, మల్లెమాల, గాజులపల్లి ఇంకా పలు గ్రామాల్లో .. గ్రామానికి రెండు మూడు చొప్పున బెల్టు దుకాణాలు ఉన్నాయి. బెల్టు దుకాణాలను తొలగించాలని ఆయా గ్రామాల్లోని ప్రజలు పల మార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకునే వారు కరువయ్యారని ఆయా గ్రామాల్లో ని మహిళలు ఆవేదన వ్యక్తం చేసున్నారు. దీంతో తమ భర్తలు పగలంతా కష్టించి సంపాదించిన సొమ్మును మద్యంకే తగలేస్తున్నారని వాపోతున్నారు. అంతేకాకుండా మద్యం తాగొచ్చి కుటుంబాలలో వివాదాలకు కాలుదువ్వుతున్నారని వ్యక్తం చేస్తు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం బెల్టు దుకాణాలను ఎప్రోత్సహిస్తే ఆయా వైన్ షాపులకు మొదట జరిమానా విధించడం జరుగు తుంది. మళ్లీ మళ్లీ పట్టుబడితే షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని పదే పదే చెబుతున్నా మండలంలోని వైన్ షాపుల యజమానులు నిబంధలు తమకు వర్తించవులే అన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. మండలం వ్యాప్తంగా రోజుకి అక్రమ బెల్ట్ షాపుల ద్వారా లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు అక్రమార్కులు.పండుగల రోజుల్లో రోజువారీ అమ్మకాలు దాదాపు పదిరెట్లు అమ్మకాలు అక్రమ బెల్ట్‌షాపుల్లో లక్షలు దాటుతోంది. తాగునీరు అందుబాటులో లేని మారుమూల ప్రాంతాల్లో సైతం మద్యం ఏరులై పారుతుంది. గుడి, బడి అనే తేడా లేకుండా సమీప ప్రాంతాల్లో సైతం మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.నివాస గృహాల మధ్యనే బెల్ట్ షాపుల ద్వారా ఇళ్ల మధ్యే బహిరంగంగానే పగలు, రాత్రి అనే తేడా లేకుండా అమ్మకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు కనీసం గా అటువైపు చూడకపోవడం శోచనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతాలకు అతి చేరువలో బెల్ట్ షాపుల్లో మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తుండగా అటువైపు వెళ్లే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల మందు బాబుల మధ్య వివాదాలు జరుగుతుండగా ఘర్షణ వాతావ రణం నెలకొనడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొందరు సిండికేట్‌గా మారి ధరలను విపరీతంగా పెంచి పేదల జేబులను కొల్లగొడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. క్వార్టర్‌పై రూ.20 నుంచి 30కి అదనంగా అమ్మకాలు జరుపు తున్నారు. ప్రభుత్వమే ఆదాయమే పరమావధిగా భావిస్తూ ఎక్కడి కక్కడ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి.

**తరచూ గొడవలు..**

వైన్ షాపులు రాత్రి 10 గంటలకు మూసివేయడంతో మందుబాబులు బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేయడానికి వచ్చి తరుచూ గొడవలు సృష్టిస్తున్నారు. ఆయా షాపుల పక్కనున్న కుటుంబాలకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తున్నారు అని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. మద్యం సెవించి నా మందు బాబులు భీభత్సం సృష్టించి ప్రజలకు చుక్కలు చూపిస్తున్న . అధికారులు పట్టించుకోక పోవడంతో మద్యం మాఫియా ఆడిందే ఆటగా పాడింది పాటగా మారింది. ఈ బెల్టాపులను నిర్మూలించి ప్రశాంతత కల్పించాలని అధికారులను బాలాయపల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

**కిరాణా కొట్టులే...బెల్టు షాపులు...**

ఒకప్పుడు బెల్టు షాపులు గ్రామానికి రెండు మూడు భయం భయంగా నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా కొనసాగు తున్నాయి. అయితే బెల్టు షాపులు అంటే మద్యం దుకాణాల్లా కనిపించవు. గ్రామాల్లో ఉన్న కిరణా షాపుల్లోనే చాలావరకు మద్యము అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఏ రాత్రి అయినా వీరికి మద్యం లభిస్తుంది.గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారీతిన బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని గ్రామీణ ప్రజలు వాపోతున్నారు.

**అధికారుల కనుసన్నల్లోనే..**

మండలంలో ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే మద్యం దందా జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలం వ్యాప్తంగా కొన్ని వందల బెల్ట్ షాపులు వెలిసినా ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నెలనెలా మామూళ్లు తీసుకుంటున్నారని, అన్నీ తెలిసి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు లేకపోలేదు. మరోవైపు మద్యం యజమానులు, బెల్ట్ షాపు నిర్వాహకులు, అధికారుల మధ్య ఒప్పందాలతోనే ఈ దందా కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి మద్యం దందాను అడ్డుకోవాలని బాలాయపల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

# కుప్పం మున్సిపాలిటీలో అడుగడుగునా అభివృద్ధి

**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో సమస్యలతో సతమతమైన కుప్పం మున్సిపాలిటీ ఇప్పుడు అభివృద్ధికి కేరాఫ్‌గా నిలుస్తున్నది. ప్రగతి మార్గంలో దూసుకెళ్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకా రంతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, ఇంచార్జి పి.ఎస్. మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు పర్యవేక్షణలో మున్సిపల్ పాలకవర్గం, కమిషనర్ అభివృద్ధి పనులను చేపడుతున్నది. అర్బన్ పార్క్,క్రీడా ప్రాంగణాలు, రోడ్డుల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతో పట్టణ రూపురేఖలు మారబోతున్నాయి. కుప్పం మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు నిత్యం పట్టణ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తు ముందుకు సాగుతున్నారు. కుప్పం మున్సిపాలిటీని రాష్ట్రం లోనే అగ్రస్థానంలో నిలుపడమే ధ్యేయంగా అధినేత ఆశయాలను ఆచరణ పెడుతూ కమిషన్ శ్రీనివాసరావు పని చేస్తున్నారు. ముఖ్యంగా మున్సిపల్ పరిధిలో ఎన్నో ఏళ్ల నాటి పూడిపోయిన మురుగునీటి కాలువలను భారీ యంత్రాలతో పరిశుభ్ర పరిచే కార్యక్రమం చేపడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఈ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆదివారం సైతం యంత్రాలతో పని చేపిస్తున్నారు.మరో పక్కన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధతో ఇప్పటికే మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. పారిశుధ్యం, పరిశుభ్రతకు, పచ్చదనం పెంపకంకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కాలువలను గుర్తించి పూడికలు తొలగింపు కార్యక్రమాన్ని చురుగ్గా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమాల పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.





# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుంది

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించే విధంగా



అధిష్ఠానం చర్యలు చేపట్టడం జరుగుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ అన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట లోని టీడీపీ కార్యాలయంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, టీడీపీ సీనియర్ నాయకులు కొండె పాటి గంగప్రసాద్‌లతో కలసి ఓజిలి, పెళ్ల కూరు, నాయుడుపేట మండలాల పార్టీ నాయకులు, కార్య కర్తలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లా డుతూ పార్టీ కోసం కష్టపడే వ్యక్తులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అందరూ కలిసి పనిచేసి మున్సిపాలిటీ, పంచాయితీ ఎన్నికల్లో విజయమే లక్ష్యం గా పనిచేయాలన్నారు. చిన్న చిన్న సమస్యలు ఏవైనా ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామన్నారు.

**అందరూ కలిసి పనిచేద్దాం:ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేటి గంగా ప్రసాద్**

అందరం కలిసికట్టుగా పని చేద్దామని రానున్న ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొండేటి గంగ ప్రసాద్. నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే వ్యక్తులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అందరూ కలిసి పనిచేసి మున్సిపాలిటీ, పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధిద్దా మన్నారు. గ్రామాలలో విభేదాలు వీడి నాయకులం తా ఒక తాటిపై నడవాలన్నారు. చిన్నచిన్న సమస్య లు ఏవైనా ఉంటే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, టీడీపీ అగ్ర నాయకులు కొండేపాటి గంగప్రసాద్, మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, నాయకులు శిరసనం బేటి విజయభాస్కర్ రెడ్డి, నెలవల రాజేష్, చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ రెడ్డి, సంచి కిష్టయ్య, పసల గంగా ప్రసాద్, కురుగొండ సొసైటీ నూతన అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య, కుందం సొసైటీ నూతన అధ్యక్షులు గుంటమదుగు పురుషోత్తం రాజు, పేరం రమేష్ నాయుడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మునునూరు శ్రీనివాసులు, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి కమలాకర్, తెలుగుదేశం పార్టీ నాయకురాలు బందిలి లక్ష్మి పాల్గొన్నారు.



# ప్రశాంతమైన జీవకోన ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** జీవకోనలోని జీవలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణాన్ని ఆనుకుని ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్టును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎస్పీ హర్షవర్ధన రాజు, డిఐఫీ వివేక్‌లు ఆదివారం ప్రారంభించారు. జీవకోన లో గత ఐదేళ్ల కాలంలో అసాంఘిక కార్యక్రమాలు పెరిగి పోవడంతో ఎన్నికల సమయంలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరడంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. తిరుపతికి జీవనాడిలాంటి జీవకోన ఇంకా వెనబడే ఉందన్నారు. వివిధ జిల్లాల నుంచి జీవనోపాధి కోసం తిరుపతికి వచ్చి జీవకోనలో స్థిరపడిన వారు అధికంగా ఉన్నా రన్నారు. కొందరు గంజాయి అమ్మకాలు, అసాంఘిక కార్యక్ర మాలతో జీవకోనకు చెడ్డ పేరు తెస్తున్నారని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పోలీసులు స్వేచ్ఛగా పని చేస్తూ డ్రోన్స్ ద్వారా పర్యవేక్షిస్తూ అసాంఘిక కార్యక్రమాలను, గంజాయి అమ్మకాలను నియం త్రించారని ఆయన తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి జెఎంసి ట్రస్ట్ ద్వారా రెండు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్స్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మొన్నటి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ కల్పించిన జీవకోన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన చెప్పారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లితండ్రులు కూడా యువత చెడుమార్గం పట్టకుండా జాగ్రత్త వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసాంఘిక కార్యక్రమాలు అరికట్టేందుకు విజుబుల్ పోలీసింగ్ లో భాగంగా జీవకోనలో పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు చెప్పారు. పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ధ చూపారని ఆయన తెలిపారు. డిఐఫీ వివిక్ సత్వరం స్పందించి అవుట్ పోస్ట్ ఏర్పాటుకు సహకరించారని ఆయన చెప్పారు. గంజాయి విక్రయాలు, అసాంఘిక కార్యక్రమాలకు కొందరు పాల్పడుతు ండటంతో ఈ ప్రాంతానికి చెడ్డ పేరు వచ్చిందన్నారు. జీవకోన ప్రాంతానికి ఉన్న చెడ్డ పేరు పోవడానికి ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఎవరైనా ఆకతాయిలు న్యూసెన్స్ కల్పిస్తే వెంటనే పోలీసులు తెలపాలని ఆయన కోరారు. జీవకోన ప్రాంతంలో 150 డ్రోన్ కెమెరాలతో నిఘాఏర్పాటు చేయడంతో అసాంఘిక కార్యకలాపాలు ప్రస్తుతం తగ్గాయని ఆయన తెలిపారు. అసాంఘిక కార్యక్రమాల జోలికి యువత వెళ్ల రాదని ఆయన కోరారు. పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటులో ఎమ్మెల్యే ఎంతో చొరవ చూపారని డిఐఫీ వివేక్ తెలిపారు. జీవలింగేశ్వర



స్వామి ఆలయమార్గం నుంచి అటవీప్రాంతం లోకి వెళ్ళే వారని ఇప్పుడు ఆ అవకాశం తగ్గిపోతుందని ఆయన చెప్పారు. వన్యప్రాణుల సంరక్షణ అటవీ శాఖ ప్రధాన విధి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయ కులు అన్నా రామకృష్ణ, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, ఏఎస్పీ రవిమనోహరాచ్చారి, డిఎస్పీ భక్తవత్సలం, అలిపిరి సిఐ రామ్‌కిషోర్, కార్పొరేటర్లు అన్నా అనిత, అన్నా సంధ్య, దూది కుమారి పాల్గొన్నారు.

# చిత్తూరు మైనార్టీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వేధింపుల నుండి కాపాడండి

**ఐరాల, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ కరువైనందున చిత్తూరులో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రెసిడెన్స్ మైనార్టీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ఇ.ఆర్‌శోభ రెడ్డి కాపు కులానికి చెందినది అయినందున పాఠశాలలో ఉపద్యాయురాలు పై కులవివక్షత, కులంపేరుతో దూచించడం మానసికంగా వేధింపులు నుంచి కాపాడాలని కొందరు పేరు చెప్పటానికి ఇష్టపడని ఉపాధ్యాయురాలులు తెలిపారు. ఎ.పి.ఆర్ మైనార్టీ బాలికల ఇంగ్లీష్ మిడియం స్కూల్‌లో ఎస్సి, బిసి,మైనార్టీ, వంటి కులానికి చెందిన ఉపాధ్యాయరాలులు ఇంగ్లీష్, ఉర్దు, సోషియల్, మేథ మేటిక్స్, ఫిజిక్స్, పిఇటి నర్సు వంటి సబ్జెక్టు 12 మంది అవుట్సోసింగ్ పద్దతిలో ఉపాధ్యాయురాలు లు విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఉపాధ్యాయురాలులు సుమారు 5 నుంచి 18 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ మైనార్టీ బాలికల పాఠశాల లో 180 మంది విద్యార్ధునిలు 5 నుంచి 10 వ తరగతి వరకు చదువు తున్నారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేక ఒక హిందీ ఉపాధ్యాయరాలు దీర్ఘకాలిక సెలవు పెట్టినట్లు తెలుస్తోంది. ఓ విద్యార్ధి తండ్రి అనారోగ్యం మృతి చెందిన ఉదయం ప్రిన్సిపాల్ ను సెలవు కావాలని అడిగితే సాయంత్రం వరకు నిలబెట్టి మానసికంగా వేధించి అసబ్యకరంగా మాట్లాడి పంపినట్లు సమాచారం.మరో విద్యార్థిని తల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కుమార్థిని చూడాలని రమ్మని చెప్పితే సకాలంలో ప్రిన్సిపాల్ పంపక పోవడం శోచనీయ మన్నారు. ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులు పాఠశాల్లోనే స్థిర నివాసం ఉండడం చేత ఆమె భర్త పాఠశాల విద్యార్థిని, ఉపాధ్యయరాలు పెత్తనం చేస్తూ అధికారాన్ని




చాలాయిస్తున్నారు. ఇఆర్.శోభ 2020ఆగస్టు డిప్యుటేషన్ మీద కమ్మని జనరల్ గురుకుల పాఠశాల నుంచి వచ్చినట్లు తెలిసింది. 2021 సెప్టెంబర్ పర్మనెంట్ ప్రిన్సిపాల్‌గా ప్రమోషన్ పొంది బైరెడ్డి పల్లిమండలంలో ఉన్న ప్రభుత్వ జనరల్ గురుకుల పాఠశాల కు ప్రిన్సిపాల్ గా వెళ్లినట్లు తెలిసింది.2025 ఏప్రిల్ నెలలో తిరిగి చిత్తూరు మురకంబట్టులో ఉన్న ఏపిఆర్ మైనార్టీ గురుకుల పాఠశాలకు ప్రిన్సిపాల్‌గా బాద్యతలు స్వీకరించారు. ప్రిన్సిపాల్ చిన్న కుమారుడు పాఠశాలలో ధర్మేంట్రీ పక్క గది పర్మనెంట్ ఇవ్వడం చేత బాలికలు ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనకు గురుయారు. అలాగే ప్రిన్సిపాల్ కుమారుడుకి డెంగు జ్వరం ఉన్నట్లు వేలూరు సిఎంసి ఆస్పత్రిలో నిర్ధారణ చేసినట్లు తెలిచిన ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఉంచుకున్నట్లు తెలిసింది.దీంతో డెంగు జ్వరం విద్యార్థునిలకు సోకె అవకాశం ఉంది. ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేకుండా (1).కళ్యాణి ఫిజిక్స్ టీచర్,(2). తార బేగం ఉర్దు టీచర్( 3).లక్ష్మి స్వీపర్ (5).రికార్డు అసిస్టెంట్ (6).లక్ష్మీ కంప్యూటర్ అసిస్టెంట్, నిలిసిపోవడం గమనార్హం. 5 సంవత్సరాలు అనంతరం కళ్యాణి ఫిజిక్స్ టీచర్ , తార బేగం ఉర్దు టీచర్ లు తిరిగి విధులోని వచ్చారు. అయినా ప్రిన్సిపాల్ ఈ ఇద్దరను నిలిసిపొమ్మని మానసికంగా వేదిస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ కరువైనందున ప్రిన్సిపాల్ ఇష్టారాజ్యంగా టీచర్లును,విద్యార్థునిలను అసబ్యకరంగా మాట్లాడి మానసికంగా వేధించడం ఆమెకు దేవుడు ఇచ్చిన వరంగా మారింది. అదేవిధంగా అందంగా లేకున్నా టీచర్లు పాఠశాలకు రవలచన అవసరం లేదని వే దిస్తుంట్లు సమాచారం. దళిత టీచర్ ను కులం పేరుతో దూచించి మానసికంగా వేదించడంమే కాకుండా అసబ్యకరంగా మాట్లాడుతున్నట్లు తెలిసింది. అంతేకాకుండా ఈ ప్రిన్సిపాల్ బైరెడ్డి పల్లి మండలం క్షమ్మనపల్లిలో ఉన్న జనరల్ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వేధింపులు, అసభ్యకరంగా మాట్లాడుతూ మానసికంగా వేధించడం కారణంగా 5మంది టీచర్లు నిలిచిపోయినట్లు తెలిసింది. ప్రిన్సిపాల్ భర్త ప్రిన్సిపాల్ అవతారమెత్తి అధికారం చెలాయిస్తూ పెత్తనం చేస్తున్నట్లు రహస్య బహిరంగమే. పాఠశాల ఆవరణలో జరిగే సమాచారం బయట చెప్పితే వారిని ఇంటికి పంపుతామని మీకు దిక్కున్న చోట చెప్పు కోమని బెదిరుస్తోంది. ఎపీఆర్ మైనార్టీ బాలికల పాఠశాలలో ప్రస్తుతం ఇంగ్లీష్, ఫిజిక్స్ టీచర్లు లేకుండా విద్యార్థినిలు చదువులు కుంటుబడుతుంది. పాఠశాలలో రెండు రోజులు ఒకసారి విద్యుత్ బోరు మరమ్మతులకు నోచుకొంటుంది. దీంతో విద్యార్థినిలుచే మెస్‌లోకి నీరు మోపించుకొని వెట్టి చాకిరి పనులు చే పించడం మామూలైంది. టీచర్‌లు పోస్టు ఆఫీసు, బ్యాంకు పనులుతో పాటు వాచ్ మెన్‌గా పనులు చెపిస్తున్నట్లు టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదివారం టీచర్‌లకు విశ్రాంతి అవసరమని ఆదేశించిన ప్రిన్సిపాల్ మాత్రం ప్రభుత్వ నిబంధనలు పాటించకపోవడం శోచనీయం. ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేక మరో 10 రోజుల్లో పాఠశాలకు దీర్ఘకాలిక సెలవులు పెట్టి వెల్లుయ్యఉన్నట్లు సమాచారం. ప్రిన్సిపాల్ భర్త టీచర్లు, వద్ద ఇంటి, వంట పనులు చెపిస్తున్నట్లు తెలిసింది. నిరాకరించిన టీచర్లు ను అసబ్యకరంగా మాట్లాడి మానసికంగా వేధించడం జరుగుతుంది. 2025 జూన్ నుంచి 2025 జులై 25 వతేది వరకు అంటే 33 రోజులు 18 సంవత్సరాలు పాఠశాలలో విధులు నిర్వహించిన హిందీ టీచర్ ప్రిన్సిపాల్ అసభ్యకరంగా మాట్లాడి మానసికంగా వేధింపులు భరించలేక పాఠశాలకు సెలవు పెట్టినట్లు తెలిసింది. నేను చెప్పినట్లు వినకుంటే మీకు జీతాలు ఇవ్వను మీకు దిక్కున్న చోట చెప్పుకోండని ధీమా వ్యక్తంచేస్తు న్నట్లు తెలిసింది. రాష్ట్రంలో పలు ఉరుకులు పాఠశాలలో అవుట్సోసింగ్ పద్దతిలో విధులు నిర్వహిస్తున్న టీచర్లుకు ప్రతినెల జీతాలు ఇస్తున్నారు.

అయితే చిత్తూరు మైనార్టీ బాలికల పాఠశాలలో మాత్రం 5నెలలకు ఒకేసారి జీతాలు ఇస్తున్నారని టీచర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. ప్రిన్సిపాల్‌పై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేస్తూ ధర్నా కచేయడానికి సన్నదమవుతున్నట్లు తెలిసింది. అలాగే 2022 సంవత్సరం ఎస్సి,ఎస్టి, బి.సి, ట్రైబుల్ వంటి గురుకుల పాఠశాలలో ఆవుట్సోసింగ్ పద్ధతి టీచర్లుకు జీతాలు పెంచారు. అయితే మైనార్టీ పాఠశాలలో పాత జీతాలు ఏడాదికి రెండు దపాలు ఇవ్వడం చేత అనేక అవస్థలు పడుతున్నట్లు పలువురు టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఎప్పటికైనా సంభదిత జిల్లా కలెక్టర్ గారు మాసమస్య లు పై కరుణించి ప్రిన్సిపాల్‌పై సమగ్రమైన విచారణ జరిపి వేధింపులు నుంచి కాపాడి విద్యార్థులు జీవితాలలో వెలుగు రేఖలు నింపి టీచర్లు విద్యార్థునిలకు న్యాయం చేయగలరని టీచర్లు కోరుతున్నారు.

## ఘనంగా ముగిసిన పలమనాలజీ స్టేట్ కాన్ఫరెన్స్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఊపిరితిత్తుల వ్యాధులకు అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్యం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించవచ్చని పలువురు వైద్య నిపుణులు




అభిప్రాయపడ్డారు. తిరుపతిలోని ఓ ప్రైవేటు సమావేశ మందిరంలో రెండు రోజుల ఊపిరి త్తుల వ్యాధులు, నియంత్రణ, ఆధునిక వైద్యం అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. రాష్ట్రస్థాయి పల్మనాలజీ సదస్సులో ఏపీ తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలు వురు వైద్యనిపుణులు పాల్గొన్నారు. వారు తమ పరిశోధన పత్రాలను సమర్పించేయడంతో పాటు శస్త్రచికిత్సా విధానాలను వివరించారు. మొదట డాక్టర్ అల్లాడి మోహన్ - ఎక్స్ ట్రా పల్మనరీ టీబీ, డాక్టర్ శుభాకర్ -అండర్ స్టాండింగ్ లేటెంట్ టీబీ, డాక్టర్ ఎస్. రఘు - షార్టర్ రెజిమెన్స్, డాక్టర్ వి.బాలసుబ్రమణ్యన్-ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ఇన్ ట్యూబర్కులో సిస్ అనే అంశంపై తమ విలువైన సూచనలు అందించారు. డాక్టర్ దీపక్ తల్వార్ స్టెరాయిడ్స్ వాడకం ద్వారా కలిగే నష్టాలు లాభాలు వివరించారు. డాక్టర్ షెనాయ్ ఊపిరితిత్తులలో రుమ టాలజీ సంబంధిత సమస్యలను వెల్లడించారు. డాక్టర్ యువరాజన్ పల్మనరీ ఫైబ్రోసిస్‌లో నూతన చికిత్స విధానాలు తెలియజేశారు. డాక్టర్ పట్టాభిరామన్ ఆధునిక పరికరాలను సమకూర్చుకోవడం, మార్పులు చేర్పులు ఆధునిక విధానాలను విశదీకరించారు. అమర హాస్పిటల్ అధినేత రమాదేవి గౌరినేని గురక అన్న అంశంపై విపులంగా వివరించారు. డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ నిద్రలో ఊపిరి తగ్గడం ద్వారా శస్త్ర చికిత్సల సమయంలో వచ్చే సమస్యలపై విపులీకరించారు. డాక్టర్ హరికృష్ణ తీవ్ర నిమోనియా సమస్య కారణంగా వచ్చే ఇబ్బందులకు వివరించారు. డాక్టర్ సునీల్ కుమార్ పొగ తాగని వారిలో లంగ్ క్యాన్సర్ నిర్ధారణపై తెలియజేశారు. డాక్టర్ సుధీంద్ర ఊపిరితిత్తులలో నీరు చేరిక క్యాన్సర్ లక్షణాలు అనే అంశం వెల్లడించారు. డాక్టర్ నాగార్జున లంగ్స్‌లో అతిచిన్న గడ్డల వ్యాధి నిర్ధారణ అనే అంశంపై విశదీకరించారు. డాక్టర్ ప్రశాంత్ లంగ్ క్యాన్సర్‌లో శస్త్రచికిత్సల ప్రాధాన్యతపై తన అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమావపరిశోధనా పత్రాలను సమర్పించిన పీజీ విద్యార్థులకు ప్రోత్సాహాలను అందించారు. అలాగే క్విజ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. రెండు రోజులపాటు వర్క్ షాప్‌ను విజయ వంతంగా నిర్వహించిన డాక్టర్ సుబ్బారావు ఆయన బృందాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రేమానంద్, తిరుమల, నీతిచంద్ర, భరత్ సూర్యప్రకాష్, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న ఇంటర్ ప్రవేశాలు ప్రక్రియ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

జిల్లాలోని ప్రభుత్వ, హైస్కూల్ ప్లస్, ఎయిడెడ్, రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్, మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియ సోమవారంతో ముగియనుంది. ఈ మేరకు ఇప్పటికే రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసింది. ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం ఆయా కళాశాల ప్రిన్సిపల్ను సంప్రదించాలని ఆర్‌ఐఓ రాజశేఖర్ రెడ్డి సూచించారు.

## శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శ్రీవారిని కమలాపురం వైసీపీ మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఏర్పడక ఆంధ్రప్రదేశ్‌లో పంటలు సరిగ్గా పండటం లేదు. రైతుల కష్టాలు, ప్రజల సమస్యలు తీర్చేలా దారి చూపాలని శ్రీవారిని కోరుకున్న.సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ దొంగ హామీలు ఇచ్చి ఒక్కటి అమలు చేయలేదు. ప్రజలు ఆశపడి ఓట్లు చేశారు. ఈ కూటమి ప్రభుత్వం మోసం చేసింది. 2029లో జరగబోయే ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావాలని జగన్ సీఎం కావాలి అని, రాష్ట్ర ప్రజలకు మంచి



జరగాలని కోరుకున్న. ఒంటిమిట్ట, పులివెందుల జెట్పిటిసి ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు సానుకూలంగా ఉన్నారు. జగన్ వెంట మేమున్నామని చెప్పే ప్రయత్నం ప్రజలు చేయబోతున్నారు. 12వ తేదీ వైసీపీ విజయం తథ్యం.

## పరిష్కార మార్గం భగవద్గీత.. అలరించిన కృష్ణం వందే జగద్గురు

### నేషనల్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపేది భగవద్గీత మాత్రమేనని సుప్రసిద్ధ జ్యోతిష విద్వాంసులు సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి పేర్కొన్నారు. జాతీయ సంస్కృత వర్సిటీ, శ్రీ అన్నమయ్య డాన్స్ అకాడమీ, అపుస్మా సంయుక్త ఆధ్వర్యంలో వర్సిటీలో కృష్ణం వందే జగద్గురు కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా విచ్చేసి కృష్ణం వందే జగద్గురుం కార్యక్రమం థీమ్ న్ను వివరించారు. ఆయన మాట్లాడుతూ భగవద్గీత మానవ జీవితానికి ప్రసాధించిన గొప్ప నిధి ఆయన కొనియాడారు. ప్రతి కుటుంబలో గీతా పఠనం చేయాలని సూచించారు. సంస్కృత అధ్యయనం ద్వారా గీతా సారాంశం అవగతమవుతుందన్నారు. అనంతరం నగరంలోని పలు పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని శ్రీకృష్ణ నృత్యప్రదర్శన, గీతాపారాయణం, గీతా సారాంశాన్ని నృత్య ప్రదర్శన చేసి వీక్షకులను అలరించారు. కార్యక్రమాన్ని వీక్షించిన అతిథుల చేతుల మీదుగా నిర్వాహకులకు నేషనల్ తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్ నమోదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రిజిస్ట్రార్ సాంబశివమూర్తి, డీన్ రజనీకాంత్ శుక్లా, నేషనల్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ మలేషియా ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ డా.నారాయణ స్వామి, వాగ్వర్ధిని పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ భూషణ్ రథ్, నిర్వాహకులు డాక్టర్ శ్రీరామ్ బాబు, నోడల్ ఆఫీసర్గా అధ్యాపకులు డాక్టర్ కనపాల కుమార్ పాల్గొన్నారు.





## రెండు బైకులు ఢీ.. అక్కడికక్కడే ఇద్దరు మృతి

### మరో ముగ్గురికి స్వల్ప గాయాలు





**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మొలకల పూడి సమీపంలో ఆదివారం మధ్యాహ్నం రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరు మృతి చెందగా, మరో ముగ్గురు గాయ పడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గొట్టిప్రోలు నుండి నాయుడుపేట వైపు వెళు తున్న స్కూటరిస్టును, అపాచీలో కార్మికుడిగా పనిచేస్తూ డ్యూటీ ముగించుకుని వాకాడు వైపు వెళుతున్న స్కూట రిస్టు ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు స్వల్పగాయాలైన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వాకాడుకు చెందిన కావలి కిరణ్ అలియాస్ బద్రి(25), నాయుడుపేట మండలం పెన్నేపల్లికి చెందిన వెంకటరమణయ్య (45) అక్కడికక్కడే మృతి చెందారు. వెంకటరమణయ్యతో పాటు వస్తున్న మహిళకు,ఇద్దరు పిల్లలకి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిని 108సాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎస్ఐ చిన్న బలరామయ్య సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని, సహాయక చర్యలు చేపట్టారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## వేగవంతంగా సాగుతున్న అభివృద్ధి పనులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేటలో నిరుపయోగంగా ఉన్న



పాత మార్కెట్ యార్డు కూల్చివేత పనులు వేగంగా జరుగుతోంది. కుప్పం ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో కుప్పం కొత్తపేటలో శిధిలావస్థలో ఉన్న పాతమార్కెట్‌యార్డును కూల్చి డీఎస్పీ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఇంచార్జి పి.ఎస్.మునిరత్నంలు తెలిపారు. కొత్తపేట అభివృద్ధి పదంలో ముందుకు దూసుకుపోతుందని కొత్తపేట టీడీపీ నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో కొత్తపేట అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ప్రభుత్వ అభివృద్ధి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నంకి, డాక్టర్ సురేష్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, కొత్తపేట ఇంచార్జ్ (అప్పు) ముఖేష్, కో ఇంచార్జ్ తిరుమగల్, కో యూనిట్ ఇంచార్జ్ వరదరాజులు, టిఎన్ఎస్ఎఫ్ మునియప్ప, బూత్ కన్వీనర్ కృష్ణ, 15వ వార్డు పార్టీ అధ్యక్షులు సుకుమార్, హరినాథ్ గౌడ్, 13వ వార్డు పార్టీ అధ్యక్షులు లోకి, బూత్ కన్వీనర్ మోహన్,అనౌన్స్మెంట్ మురళి, రాసుకుట్టి పాల్గొన్నారు.

## నగరి గంగ జాతర ఘనంగా జరుపుకుందాం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి శివాలయం నందు గంగ జాతర ఘనంగా నిర్వహించుటకు గంగ జాతర నిర్వాహకులు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా గంగజాతర, ఘనంగా నిర్వహించాలని ప్రతి ఒక్కరూ గంగ జాతర నిర్వహించుటలో భాగస్వాములు కావాలని, అందుకు పురప్రజలు అందరూ



సహకరించాలని నిర్వాహకులు చిరంజీవి రెడ్డి కోరారు. గ్రామ పెద్దలు, ప్రజలు, యువకుల సలహాలు తీసున్నారు. ఆ మేరకే ఈసారి గంగజాతర ఘనంగా నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 2వ తేదీ మంగళవారం రాత్రి చాటింపు, 9, 10, 12 తేదీలలో గంగ జాతర జరుగుతుందన్నారు. గ్రామ సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రెడ్డి,ఆనం సురేష్, దయానిధి, కృష్ణారెడ్డి, గుణశేఖర్, జ్యోతి నాయుడు, ఆర్.బాబు, గోపాల్ రెడ్డి, ఎల్‌కె.రామన్ హరిబాబు, బాబు రెడ్డి, రామమూర్తి యాదవ్, శ్రీనివాసులు, శ్రీనివాసన్, చలపతి, ఇంద్రయ్య, విలేకరి మణి, బాబు,వెంకటముని, రామ్మూర్తి యాదవ్, రమేష్, సుబ్రహ్మణ్యం, కోలా బాలాజీ, మణి, వేలు, కుమార్, మునిరత్నం, వీరయ్య, గిరి మురళి, జనార్ధన్, శంకర్, ధన, రాజేష్, మహేష్, అశోక్, విక్కీ, సునీల్, గ్రామ పెద్దలు, పుర ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## బోయకొండపై తరగని భక్తుల రద్దీ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం



భక్తుల రద్దీ పెరిగింది. ఉదయాన్నే అర్చకులు పేద పండితులు నడుమ అమ్మవారికి విశేషాలు అలంకరణ నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూ లైన్ లోని భక్తులతో నిండిపోయాయి ఎటు చూసినా యాత్రికుల సందడి కనిపించింది. ఉప కమిషనర్ ఏకాంబరం అధికార ఆర్చక సిబ్బంది యాత్రికులకు వసతి సౌకర్యాలు కల్పించారు.

## రెండు ద్విచక్రవాహనాలు వేలం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి పోలీసు స్టేషన్‌లో కర్ణాటక మద్యం అక్రమముగా తరలించిన కేసులలో పట్టుబడిన రెండు ద్విచక్రవాహనాలను ఈనెల 13వ తేదీ బుధవారం పెద్దపంజాణి పోలీసుస్టేషన్ ఆవరణంలో వేలం వేయనున్నట్లు పెద్దపంజాణి ఎస్ఐ ధనుంజయ రెడ్డి తెలిపారు.చిత్తూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, డిప్యూటీ కమిషనర్ వారి ఉత్తర్వుల మేరకు పెద్దపంజాణి పోలీసు స్టేషన్ ఆవరణంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో జరిగే ఈ బహిరంగ వేలంలో తగిన రుసుమును చెల్లించి ద్విచక్రవాహనముల వేలములో పాల్గొనవచ్చని ఎస్ఐ తెలిపారు.

## కాలనీలో పక్కా గృహాలు, మౌలిక వసతులు కల్పించండి



**గూడూరు మేజర్‌న్యూస్:** రాయలసీమ పేరు ఎలా వచ్చిందో తెలి యదు కాని ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందంటే అతి శయోక్తి కాదు. పేరులో రాజసం ఉన్నా అక్కడ ఉన్న వాళ్లు ఎవరు తమను ఆదుకుంటారని ఎదురు చూసే గిరిజనం కావడం విశేషం. తెలుగుదేశం నాయకులు పెంచలకోన దేవస్థానం ధర్మకర్తల మండలి మాజి ఛైర్మెన్ తానంకి నానాజి దృష్టి పడే వరకు సభ్య సమాజానికి తామెవరో తెలియదు అన్నట్లు జీవితం సాగిస్తూవచ్చారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రజాప్రతినిధులతో పాటు గ్రామస్థాయి నాయకుల వరకు ప్రజల వద్దకు వెళ్లండి అనడంతో ఒక్కసారిగి సమ స్యలు వెలుగు చూస్తున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా జీవిస్తున్నా ఎదుగూ బొదుగూ లేక, గుర్తింపు లేదా అన్నట్లు ఉన్న రాయలసీమ కాలనీ వాసుల దుస్థితి చూసి ఒక్కసారిగా చుట్టు పక్కల వాళ్లు ఉలిక్కి పడ్డారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు తానంకి నానాజి దృష్టికి రావడంతో సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టారు. మండల కేంద్రం లోని మిక్సిడ్ కాలనీ, రాయలసీమ గిరిజనకాలనీలో గత 20 ఏళ్లుగా గిరిజనులు నివాసం ఉంటున్నారు. కాలనీలోకి వెళ్లేందుకు దారులు సరిగా లేక, ఆ ప్రాంతమంతా ముళ్ళ చెట్లతో నిండి ఉంది. రెండు రోజుల క్రితం ఆ కాలనీలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్య క్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తానంకి నానాజీకి అక్కడి ప్రజలు తమ సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన ఆయన అధికారులను అక్కడకు పిలిపించి మాట్లాడారు. కాలనీ వాసులు తమకు ఇళ్ల పట్టాలు పక్కా గృహాలు మంజూరు చేయించాలని కోరుతున్నారు. ఇన్ని సంవత్సరాలు ఇక్కడ ఉంటున్నా తమను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమను వెలుగులోకి తీసుకువచ్చారని తమ కాలనీలో మౌలిక వసతులు కల్పించి ఆదు కోవాలని కోరుతున్నారు.

## అసాంఘిక శక్తుల కార్యకలాపాలకు అడ్డుకట్ట : డీఎస్పీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** అసాంఘిక శక్తులకు తావులేదని వాల్ల కార్య కలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని డీఎస్పీ గీతాకుమారి పేర్కొన్నారు. ఆదివారం వేకువ జామున డిఎస్పి ఆదేశాలతో గూడూరు పట్టణ సమీపంలోని గాంధీనగర్ టిడ్కో



గృహాల్లో పోలీసులు కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలా పాలు, చట్ట వ్యతిరేక పనులను నిరోధించే దిశగా నేరాల నియంత్ర ణకు పోలీసులు బృందాలుగా ఏర్పడి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 5 ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈతనిఖీల్లో గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్, గూడూరు ఒకటో పట్టణ ఎస్సై తిరుపతయ్య, పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గూడూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్ల కౌన్సెలింగ్ నిర్వహించబడింది. రికార్డులు పరిశీలించి, నవీకరించబడ్డాయి. అదే విధంగా రెండవ ప్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీ షీటర్లు గొడవలు, తగువులు లేదా చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనకూడదని సిఐ శ్రీనివాసులు హెచ్చరించారు.

## ఘనంగా సింగల్‌విండో అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** యాదమరి సింగల్‌విండో అధ్యక్షురాలు, యాదమరి టీడీపీ మహిళ అధ్యక్షురాలు చిత్ర జన్మదిన వేడుకలు ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ యాదమరి టిడిపి మండల అధ్యక్షురాలు చిత్ర టీడీపీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని, మండలంలో తెలుగు దేశం పార్టీకి కొరకు పనిచేసిన నాయకురాలు, పేదబడుగు బల హీన వర్గాలకు ఆర్థికంగా సహాయ పడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, చిత్తూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గోపాల్, చిత్తూరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ప్రభుతేజ, హనుమంతునాయుడు, పాండు, కృష్ణమూర్తి, చంగల్ రాయన్ పాల్గొన్నారు.



## చిరంజీవి జీవితం ఆదర్శనీయం : ఎమ్మెల్యే

### మెగా అభిమానుల సేవలు ప్రశంసనీయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జీవితం అందరికి ఆదర్శనీయమని గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ అన్నారు. పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వారోత్సవలలో భాగంగా అఖిల భారత చిరంజీవి యువత, మెగాబ్రదర్స్ సేవాసమితి ఆధ్వర్యంలో ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో ఆది వారం జరిగిన రాష్ట్రస్థాయి మెగా పాటల(క్వార్టర్ ఫైనల్స్) పోటీల్లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ సినీ రంగంలో ఇప్పటి తరానికి రాబోయే తరానికి చిరంజీవి స్ఫూర్తి దాయ కమని, చిరంజీవి స్ఫూర్తితో ఆయన అభిమానులు రక్తధాన శిభిరాలు



ఏర్పాటు చెయ్యడంతోపాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చెయ్యడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం అఖిల భారత చిరంజీవి యువత సభ్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావ్ మాట్లాడుతూ మెగా ఫ్యామిలీ ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామని, అందుకు సహకరిస్తున్న అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. గూడూరులో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో ఎంపికైన వారు తాడేపల్లి గూడెంలో జరిగే సెమీఫైనల్స్‌కు వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విజేతలకు చిరంజీవి యువత రాష్ట్ర నాయకులు, జనసేన ప్రోగ్రామ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి పగడాలమురళి, కొట్టే వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాడుతా తీయగా విన్నర్ సుగంధిని, నెల్లూరు కార్పొరేషన్ జనసేన అధ్యక్షులు దుగ్గిసెట్టి సుజయ్ బాబు, చిన్నా జనసేన న్యాయ నిర్ణేతలుగా కోలా విజయ లక్ష్మీ, సారంగం సులక్ష్మి, ఇస్కపల్లి శివప్రసాద్, కొత్తపల్లి వసంత కుమార్, శ్యాం, మెగా అభిమానులు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిఓసి మోహన్, మండల అధ్యక్షులు భాస్కర్, బాలసుబ్రమణ్యం, శివ, నాయకులు నాగార్జున, సాయి, భాస్కర్, వెంకయ్య, రాజా, శంకర్,గురుబాబు, కార్తీక్, మహేశ్, మనోజ్, మధు, రవి, శివాజీ, లతీఫ్, చిన్నా,వెంకటేష్, మస్తాన్, తనోజ్, శ్రీను, జగదీశ్ గాయని గాయకులు మెగా అభిమానులు, జనసైనికులు పాల్గొన్నారు.

## గణనాథుని సేవలో తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారిని తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి నందా స్వామివారిని శనివారం ఉదయం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఈఓ చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్ర పటాలు, శేషవస్త్రాలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీధర్ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, కాణిపాకం ఎస్ఐ నరసింహులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగర్ మండలం కత్తిరి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84సంవత్సరంలో చదివిన పూర్వవిద్యార్థుల సమ్మేళనం 41 సంవత్సరాల తర్వాత కలవడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాలల్లో ఆడుకున్న ఆటలు పాటలు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి ప్రధానో పాధ్యాయులు చంగల్ రాజు అధ్యక్షులు జరిగింది. ఏర్పాటు చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. గురువులను కలుసుకొని వారు బోధించిన పాఠ్యాంశాలను మరోసారి గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## 21న రాగి రేకులకు టెండర్ కం వేలం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు హుండి ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన కాపర్ సిల్వర్ కోటెడ్ రాగి రేకులు ఆగష్టు 21వ తేదీలలో టెండర్ కమ్ వేలం (ఆఫ్‌లైన్) వేయనున్నారు.ఇందులో కాపర్ (3000కేజిలు) -15 లాట్లు ఆగష్టు 21న వేలానికి ఉంచారు.ఇతర వివరాలకు తిరుపతిలోని హరేరామ హరేకృష్ణ రోడ్డులో గల టీటీడీ మార్కెటింగ్ కార్యాలయం (వేలం) 0877-2264429, నంబర్లలో కార్యాలయం పని వేళల్లో, టీటీడీ వెబ్‌సైట్ సంప్రదించగలరు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలకసంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్టు 11వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రం తో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలన్నారు.



## లోకయ్య కర్మ క్రియలకు హాజరైన వైకాపా నాయకులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపల్లి పంచాయతీ అనుపల్లి గ్రామానికి చెందిన బొడ్డు మధు రాయల్ తండ్రి బొడ్డు లోకయ్య కర్మ క్రియలకు హాజరైన రామచంద్రపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి. బొడ్డు లోకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన యాదవ్, అనుపల్లి పంచాయితీ వైఎస్ఆర్సిపి పంచాయతీ అధ్యక్షులు దేవరాజు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కానాల శంకర్ రెడ్డి, యారం కోటి రాయల్, యారం సాంబయ్య రాయల్, బొడ్డు నరహరి రాయల్, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కుందాం సొసైటీ ఛైర్మన్‌గా పురుషోత్తం రాజు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని కుందాం సొసైటీ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటమడుగు పురుషోత్తం రాజు నియమితులయ్యారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా గుంటమడుగు పురుషోత్తం రాజు,సభ్యులుగా వై. వెంకటయ్య, పి.బాలగుర్నాథ్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. కుందం సొసైటీ నూతన అధ్యక్షులు గుంటమడుగు పురుషోత్తంరాజు మాట్లాడుతూ కుందాం సొసైటీ అధ్యక్షులుగా నియమించడం పట్ల సూళ్లూరు పేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకి కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు ఈ అవకాశం కల్పించినందుకు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు. నాపై నమ్మకంతో నాకు ఈ పదవిని అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రైతులకు మెరుగైన సేవలు అందిస్తానన్నారు. ఈ అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం లకి కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



# అభినయ్ రెడ్డి చెత్త మాటలు మానుకో : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలో చెత్తకుప్పలు పేరుకు పోయాయని మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నాడని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విమర్శించారు. సుందరయ్య నగర్‌లోని ట్రాన్సిట్ పాయింట్ వద్ద ఉన్న చెత్త వద్ద ఫోటులకు పోజులు ఇచ్చి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై అభినయ్ రెడ్డి విమర్శలు గుప్పించారని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ మేయర్‌గా పని చేసిన వ్యక్తికి ట్రాన్సిట్ పాయింట్ అంటే తెలవదా అని ఆయన ప్రశ్నించారు. సుందరయ్య నగర్‌లో అభినయ్ రెడ్డి డిప్యూటీ మేయర్‌గా ఉన్నప్పుడు ట్రాన్సిట్ పాయింట్ ఉందన్న విషయం మరిచి ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వార్డులోని వీధుల్లో చెత్త ఊడ్చాక ట్రాన్సిట్ పాయింట్‌లో చెత్తను పోసి ఉదయం, రాత్రి డంపింగ్ యార్డ్‌కు తరలించడం నిత్యం జరిగే పని అన్నారు. స్వర్ణాంధ్రా - స్వచ్ఛాంధ్ర గురించి మాట్లాడే అర్హత అభినయ్ రెడ్డికి లేదని ఆయన విమర్శించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో పారిశుద్ధ్యం ఎలా ఉండేదో ప్రజలందరికీ తెలుసని ఆయన చెప్పారు. గత నెలలో స్వచ్ఛ సూపర్ లీగ్‌లో తిరుపతి గెలుపొంది ప్రెసిడెన్షియల్ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా వైసిపికి చెందిన మేయర్, కమిషనర్ మౌర్యాలు స్వీకరించారని ఆయన తెలిపారు. పరిశుభ్ర నగరంగా తిరుపతి ఉందా లేదా అని తన సొంత పార్టీకి చెందిన మేయర్‌ను అభినయ్‌రెడ్డి అడిగి తెలుసుకుంటే బాగుంటుందన్నారు. పూటకో వేషంతో సొంత మీడియాకు తోడుసోషల్ మీడియాలో నిత్యం అబద్దాలు ప్రచారం చేసుకోవడం అభినయ్ రెడ్డి మానుకోవాలని హితవు పలికారు. వందలాది పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగులు తిరుపతిని పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. వారి కృషిని అభినందించాల్సింది పోయి అభినయ్ రెడ్డి ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇకనైనా అసత్య ఆరోపణలు అభినయ్ రెడ్డి మానుకోవాలని ఆయన సూచించారు.



## ఇంటిని మాకు లీజుకు ఇచ్చాడు.. ఫర్నీచర్ ధ్వంసానికి మాకు ఎటువంటి సంబంధం లేదు

**బాధితులు ప్రదీప్ కుమార్, నాని**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** మంగళంలో దికో వర్క్ స్పేసెస్ (ఏ యూనిట్ ఆఫ్ సెకండ్ యూనివర్స్ (ప్రైవేట్ లిమిటెడ్) సంస్థలో జరిగిన ఫర్నిచర్ ధ్వంసానికి మాకు ఎటువంటి సంబంధం లేదని, ఇంటి యజమాని తమకు జిమ్ ఏర్పాటుకు ఇంటిని అద్దెకు ఇవ్వడం జరిగిందని బాధితులు ప్రదీప్‌కుమార్. మంగళంకు చెందిన నాని తెలియజేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రదీప్ కుమార్, నాని మాట్లాడారు. ఆ ఇంటిలో రామిరాయరెడ్డి నరేంద్ర, మరో వ్యక్తి ముగ్గురు కలిసి వర్క్ స్పేసెస్‌ను నడుపుకునే వారని, అయితే ఇంటి యజమాని తులసీరామ్ వారి అగ్రిమెంట్ రద్దు చేసిన ఆరు నెలల తర్వాత మాకు ఇంటిని జిమ్ నడుపుకోవడానికి అగ్రిమెంట్ చేయడం జరిగిందన్నారు. అయితే ఇంటి యజమానికి, అతని తమ్ముడు మధ్య జరుగుతున్న గొడవ కారణంగా ఆ ఇంటిలోకే మేము వెళ్ళక అందులో ఉంటున్న వారిని ఇల్లు ఖాళీ చేయాలని తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయితే ఇంతలో ఫర్నిచర్ ధ్వంసం అయిందని, తమపై తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదు చేయడం బాధాకరమన్నారు. ఇంటి యజమాని, అతని తమ్ముడు మధ్య జరుగుతున్న గొడవలే దీనికి ప్రధాన కారణమని, వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని ఇల్లును మాకు పోలీసులు ద్వారా ఖాళీ చేయించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## హంద్రీనీవా కాలవ పనులను పర్యవేక్షించిన చల్లా

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సింగిరిగుంట ప్రాంతంలోని హంద్రీనీవా కాలవ పనులను ఆదివారం టిడిపి పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మాధవరెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు విరూపాక్షి, టిడిపి సీనియర్ నాయకులు సి.వి.రెడ్డి ,పోలీసు గిరి, ఏఎంసీ చైర్మన్ సమీపతియాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మోపూరి మోహన్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్, ప్రసాద్ స్వామి, రాంబాబు, హరి జనసేన నాయకులు హరి నాయక్, బాలాజీ నాయక్, బొట్టు శీను పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆరోగ్యానికి మించిన సంపద లేదు

**అరిగిలవారిపల్లెలో ఉచిత మెగా వైద్య శిబిరంలో మణి యాదవ్**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఆరోగ్యానికి మించిన సంపద లేదు, ఎన్ని కోట్ల రూపాయల ఆస్తులున్న, ఎంతమంది బంధువులు ఉన్న,మనిషి ఆరోగ్యానికి మించింది లేదని అందులో భాగంగానే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ ఉచిత మెగామెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేశామని ఎస్వి జూపార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్ అన్నారు. ఆదివారం ఉదయం చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతీ, అరిగిలవారిపల్లె గ్రామంలో నరేంద్ర హాస్పిటల్ వారు మణియాదవ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఎస్వి జూపార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర హాస్పిటల్ ఉచిత వైద్యసేవలను అరిగిలవారిపల్లె గ్రామంలో అందించడం సంతోషమన్నారు. ఈ వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యపరంగా తమ సమస్యలను డాక్టర్ల దృష్టికి తీసుకువచ్చి ఉచిత వైద్య సేవలను పొందడం సంతోషం అన్నారు. వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఎముకలు, కీళ్ల నొప్పులు, జనరల్ మెడిసిన్, తదితర వైద్య సేవలు అందించారన్నారు. తీవ్రమైన సమస్యలు ఉన్న వారిని తిరుపతి లోని నరేంద్ర ఆసుపత్రికి తీసుకెళ్లి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలను అందిస్తామని నరేంద్ర హాస్పిటల్ డాక్టర్స్ తెలియజేశారని మణియాదవ్ అన్నారు. అలా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఉన్న వారి కోసం సోమవారం తమ వాహనముతో తీసుకెళ్లి ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని ఆరోగ్యం పూర్తిగా నయమైన తరువాత తిరిగి అరిగిలవారిపల్లె గ్రామానికి పంపుతామన్నారు. గ్రామాలలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, ఎంతో ఉపయోగంగా ఉంటుందని మణి యాదవ్ అన్నారు. ఈ వైద్య శిబిరంలో చంద్రగిరి మండలం వైస్ యంపిపి బొజ్జా వెంకటరత్నం, వైద్య శిబిరం నిర్వాహలు పానేటి చెంగల్రాయులు, నరేంద్ర హాస్పిటల్ డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ మౌనిక, శ్రీకాంత్, పిఆర్ఓ పురుషోత్తం పాల్గొన్నారు.



## నేడు పులిచెర్లలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా స్థాయి ప్రజా గ్రీవెన్స్ పరిష్కార సమావేశం ఉదయం 9:30 పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పులిచెర్ల, రొంపిచర్ల ప్రజలు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా అధికారులు, డివిజనల్ అధికారులు పాల్గొంటా రు. జిల్లా ప్రజలు వయ్య ప్రయాసాలతో సోమవారం చిత్తూరు కలెక్టరేట్ కి రావద్దని ప్రజలు గమనించాలని పై ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదుచేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## భాను ప్రకాష్ రెడ్డికి మాతృవియోగం

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** టిటిడి పాలకమండల సభ్యులు, బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి మాతృమూర్తి గుడుపల్లి అరుణమ్మ మృతి చెందారు. ఆమె గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాసను విడిచారు. అరుణమ్మ భౌతిక కాయాన్ని సందర్శనార్థం భానుప్రకాష్‌రెడ్డి నివాసం వద్ద ఉంచారు.

**నేడు అంతిమ సంస్కరణలు...** టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి మాతృమూర్తి పార్థివదేహానికి సోమవారం అంతిమ సంస్కరణలు చేయనున్నారు. గోవింద ధామం వేదికగా జరగనున్న ఈ కార్యక్రమానికి వేలాదిమంది కార్యకర్తలు, అభిమానులు హాజరు కానున్నారు. ఈ మేరకు అంతిమ సంస్కారం ఏర్పాటు పూర్తి చేశారు.

**శోకహృదయాంతో పలువురు నివాళి...** టిటిడి పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తల్లి అరుణమ్మ పార్థివ దేహానికి శోక హృదయంతో పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, కార్పొరేటర్లు అన్నా అనిత, నరసింహచారి, నరేంద్ర, అన్నా రామచంద్రయ్య, బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పూలమాలవేసి నివాళులర్పించారు. భాను ప్రకాష్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే వైఎస్ఆర్సిపి తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అధినాయ రెడ్డి అరుణమ్మ మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. వైస్సార్సీపీ నగర అధ్యక్షులు మల్లం రవి చంద్ర రెడ్డి, భాగ్యనగరం శేఖర్ రెడ్డి, తుడా వెంకటరెడ్డి, పసుపులేటి సురేష్ రాయల్, సుధీర్, సతీష్ వున్నారు.





## చిత్తూరు 8వ వార్డు వెంగళరావు కాలనీలో వర్షం కష్టాలు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

చిత్తూరు పట్టణంలోని 8వ వార్డు వెంగళరావు కాలనీ ప్రజలు ప్రతిసారి వర్షం పడితే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి చినుకు పడినా వీధులు మురుగు నీటితో నిండిపోవడం, కాలువలు ముంచెత్తడం ఈ ప్రాంతంలో సాధారణ విషయంగా మారిపోయింది. వర్షపు నీటితో పాటు కాలువల మురికి నీరు రహదారుల మీదకి రావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం కష్టమవుతోంది. ప్రతిసారి వర్షం కురిసిన వెంటనే వీధులు చిన్న చెరువుల్లా మారిపోతున్నాయి. దీనివల్ల పిల్లలు పాఠశాలకు వెళ్లడమే కాక, ఉద్యోగస్తులు, వృద్ధులు కూడా బయటకు వెళ్లడం చాలా కష్టసాధ్యమవుతోంది. మురికి నీటిలో దోమల పెరుగుదల, దుర్వాసనతో పాటు పాము, పురుగుల భయం కూడా ఉంది. వర్షపు నీటిలో కలిసిన కాలువ నీరు ఆరోగ్యానికి హానికరం కావడంతో, జ్వరం, చర్మవ్యాధులు వంటి సమస్యలు రావచ్చనే భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానికులు చెబుతున్నదాని ప్రకారం, గత 30 సంవత్సరాలుగా ఈ సమస్య కొనసాగుతున్నప్పటికీ, అధికారులు ఎటువంటి శాశ్వత పరిష్కారం తీసుకురాలేదు. ఎన్నిసార్లు ఫిర్యాదులు, అర్జీలు పెట్టుకున్నా పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రతి సారి సమస్య తలెత్తినప్పుడు తాత్కాలిక చర్యలు మాత్రమే తీసుకుంటున్నారని, దీని వల్ల సమస్య మళ్లీ మళ్లీ వస్తోందని వాపోతున్నారు. ప్రజలు స్పష్టం చేస్తున్నారు. మాకు కావలసింది మాటలు కాదు, పని. కాలువలు సరిగా శుభ్రపరిచి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిస్తే మాత్రమే ఈ ఇబ్బందులు తగ్గుతాయని, వర్షాకాలం ఇంకా కొనసాగుతుండగా, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, సంబంధిత విభాగాలు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆకాంక్ష ఒక్కటే. వెంగళరావు కాలనీ మురికి నీటిమయమైన వీధులు కాకుండా, శుభ్రంగా, సురక్షితంగా ఉండే కాలనీగా మారడం. దీనికోసం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం పొయ్యగ్రామం సమీపంలో మల్లీగుంట రోడ్డు వద్ద జాతీయ రహదారిపై బైక్‌ను కారు ఢీకొట్టడంతో ఆదివారం లింగమనాయుడు పల్లికి చెందిన కోగిల జయరాం (35) అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. తొట్టంబేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|


## బాలాయపల్లి మండల సొసైటీ అధ్యక్షులు ఎంపిక

**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఐదు సింగిల్ విండోలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. బాలాయపల్లి సొసైటీ అధ్యక్షుడిగా బాలాయపల్లికి చెందిన రాయి సత్యం నాయుడు, జయంపు సొసైటీ అధ్యక్షుడిగా జయంపు గ్రామానికి చెందిన ఎయంసి మాజీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్ రావు, భైరవరం సొసైటీ అధ్యక్షుడిగా భైరవరం గ్రామానికి చెందిన దాసరి ప్రభాకర్‌నాయుడు, నిడిగల్లు సొసైటీ అధ్యక్షులుగా నిడిగల్లు గ్రామానికి చెందిన ఆది వెంకటకృష్ణ రెడ్డి, యాచవరం సొసైటీ అధ్యకుడిగా వెంగమాంబపురం గ్రామానికి చెందిన ఏఎంసి మాజీ చైర్మన్ చంద్రశేఖర్‌నాయుడులు నియమితులయ్యారు. తమను సింగిల్‌విండోల అధ్యక్షులుగా నియమించ డానికి కృషి చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు కృత జ్ఞతలు తెలిపారు.












విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

# ఎస్వీయూలో నెట్వర్క్ ప్రాబ్లం

**ఇంటర్నెట్ సౌకర్యం లేక పరిశోధన విద్యార్థులు ఇబ్బందులు**
**నెట్వర్క్ పై అధికారులు దృష్టిసారించాలని అభ్యర్థన**
**ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిశోధకులు, విద్యార్థులు**
**సమస్య పరిష్కారం కాకుంటే టవర్లు కూల్చేస్తాం: విద్యార్థి సంఘాలు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూలో దేశంలోని ప్రఖ్యాత టెలికాం కంపెనీలైన బిఎస్ఎన్ఎల్, జియో నెట్వర్క్, ఎయిర్టెల్ నెట్వర్క్ వంటి సంస్థలకు సంబంధించిన టవర్లు ఉన్న నెట్వర్క్ ప్రాబ్లం సమస్య వస్తుందని, కనీసం చరవాణి కాల్స్ మాట్లాడేందుకు కూడా సిగ్నల్ సరిగా రావడం లేదని విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ఎమర్జన్సీ కోసం ఇంపార్టెంట్ కాల్స్ మాట్లాడాలి అంటే కూడా తీవ్ర ఇబ్బందిగా ఉందని విద్యార్థులు, పరిశోధకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వర్సిటీ ప్రత్యేకమైన స్థలం కేటాయించి ఆయా కంపెనీలతో సహకార ఒప్పందాలు చేసుకుని జియో కంపెనీకి కొన్ని ప్రత్యేకమ్కెన హక్కులను ఇస్తే సద్వినియోగం చేసుకోకుండా నెట్వర్క్ ప్రాబ్లంతో విద్యార్థులకు, పరిశోధకులకు, బోధన, బోధనేతర సిబ్బందికి తీవ్ర ఆటంకాలు కలిగిస్తుందని రాష్ట్ర యూనివర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలోనే ఒక చోట నుంచి మరోచోటికి చరవాణి ద్వారా కాల్ చేస్తుంటే కూడా సరిగా నెట్వర్క్ అందడం లేదని నిమిషం, రెండు నిమిషాలు, ఐదు నిమిషాలు, గంటల తరబడి బిజీబిజీ అనే టోన్ రావడం తీవ్ర ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. నెట్వర్క్ సరిగా పనిచేయని పక్షంలో వర్సిటీ ఉన్నతాధికారులు ఆ కంపెనీలతో చేసుకున్న సహకార ఒప్పందాన్ని రద్దుచేసి వెంటనే క్యాంపస్ లో ఉన్న టవర్లను తీసివేయాలని డిమాండ్ చేశారు. చరవాణి ద్వారా కాల్స్ చేసేందుకే సిగ్నల్ సరిగా లేకపోతే ఇంకా పరిశోధనలు ఎలా కొనసాగుతాయని, ఇంటర్నెట్ సౌకర్యం కూడా వర్సిటీలో అంతంత మాత్రమే ఉందని, పరిశోధకులకు ఇంటర్నెట్ సౌకర్యాలు, ప్రత్యేకమైన ల్యాబ్ వసతులు, పరిశోధనకు చేసేందుకు పరిశోధకులకు ప్రత్యేక గదులు, కంప్యూటర్లు నెట్వర్క్ అందించాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. తిరుపతి పట్టణానికి నడిబొడ్డున ఉన్నటువంటి వర్సిటీ క్యాంపస్లో జియో, ఎయిర్టెల్, బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సరిగా రాకపోవడం లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని ఆక్రోసించారు. ఇప్పటికైనా వర్సిటీ ఉన్నతాధికారులు సదరు ఆయా కంపెనీ అధికారులతో మాట్లాడి సత్వరమే వర్సిటీలో నెట్వర్క్ పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా వర్సిటీ సహకార ఒప్పందం మేరకు వారితో చర్చించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వర్సిటీలోని టవర్లను అఖిలపక్ష విద్యార్థి సంఘాల నేతలతో కూల్చివేస్తామని హెచ్చరించారు.



## ధర్మరాజులు స్వామి ఉత్సవాలలో దేశం నాయకులు

**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం పాపానాయుడుపేటలో వెలసిన శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజులు స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పేడు మండల టిడిపి అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణవేణి విచ్చేశారు. వారిని చేనేత సంఘం సభ్యులు స్వాగతం పలికి, శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం వారిని సత్కరించి, స్వామివారి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం సభ్యులు, పాపానాయుడు పేట టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఫోటో ఉత్సవాలలో దేశం నాయకులు

### ఉత్సవాలలో ఎస్వీవి దిలీప్



**ఏర్పేడు మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం పాపానాయుడుపేట గ్రామంలో వెలసిన శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్వీవి నాయుడు కుమారుడు ఎస్వీవి దిలీప్ నాయుడు విచ్చేశారు. వారిని చేనేత సంఘం సభ్యులు స్వాగతం పలికి, శ్రీ దౌపతి సమేత శ్రీ ధర్మరాజు స్వామి వారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం దిలీప్ నాయుడుని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం సభ్యులు కృష్ణప్ప మొదలి, అర్జున్ బాబు, రవికుమార్, పెద్ద సుబ్రహ్మణ్యం, మాధవయ్య, దొర కృష్ణ, కందవేలు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సవాలలో బిజెపి నేత కోల ఆనంద్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం పాపానాయుడుపేట గ్రామంలో వెలసిన శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ విచ్చేశారు. వారిని చేనేత సంఘం సభ్యులు స్వాగతం పలికి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి,శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజు స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం సభ్యులు కృష్ణప్ప మొదలి, అర్జున్ బాబు, రవికుమార్, పెద్ద సుబ్రహ్మణ్యం, మాధవయ్య, దొర కృష్ణ, కంద వేలు, సుబ్రమణ్యం,తదితరులు పాల్గొన్నారు.





## పాల మానెమ్మ ఉత్సవాల్లో దేశం నాయకులు

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం సరస్వతి కండ్రిగ ఆదివారం నాడు గ్రామంలో పాల మానెమ్మ కొలుపు ఉత్సవం గ్రామస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి విచ్చేశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి రెడ్డి వారి గురువారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న రెడ్డి వారి గురువారెడ్డిని శాలువా,పూలమాలలతో సత్కరించిన ఆలయ నిర్వహకులు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ అంకయ్య,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మునయ్య,పార్లమెంటు యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్,మండల పార్టీ నాయకులు,గ్రామ యువ నాయకుడు బాలసుబ్రమణ్యం, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విఖనసాచార్యుల సన్నిధికి శ్రీ మలయప్పస్వామి.

**తిరుమల మేజర్ న్యూస్,** తిరుమల శ్రీవారి ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు ఆదివారం ఉత్తర మాడ వీధిలో గల విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేశారు. విఖనస మహర్షి జయంతి శ్రావణ పౌర్ణమి నాడు జరిగింది. ఆ మరుసటి రోజు స్వామి, అమ్మవార్లు విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేయడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవారి ఆలయంలో వైఖానస ఆగమం ప్రకారం నిత్యకైంకర్యాలు, సేవలు, ఉత్సవాలు జరుగుతాయి. ఈ వైఖానస ఆగమశాస్త్రాన్ని విఖనస మహర్షి రచించారు.సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఆస్థానం నిర్వహించి నివేదన చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పారు పత్తేదార్ బాల సుబ్రహ్మణ్యం, విఖనస ట్రస్టు కార్యదర్శి గంజాం ప్రభాకరాచార్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## రేణిగుంటలో చెరువులను తలపించేలా రోడ్లు

**రేణిగుంట, మేజర్న్యూస్:** రేణిగుంట పట్టణంలో కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని పలు వీధులు చెరువులు , కాలవలు తలపించింది. ఆదివారం సాయంత్రం పడిన వర్షానికి రేణిగుంట ఎన్టీఆర్ కూడలి వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం, కొన్ని ద్విచక్ర వాహనాలలోకి అయితే నీరు చేరడంతో వాహనాలు మురాయించడంతో వాహనదారులు వాహనదారుల తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**పంచాయతి నిర్లక్ష్యం..**
**స్థానికుల ఆవేదన..**

వర్షపు నీరు భారీగా రోడ్డుపై నిలిచిపోవడంతో పనికి ప్రజలు పంచాయతీ పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని పలు విధుల్లో కాలువలో చెత్త చెదారాలు వంటి వ్యర్థాలు తొలగించుకోవడం వల్ల ఇలా రోడ్డుపై వర్షపు నిలిచిపోయిందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## “ఆదివాసి సాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు పరిశోధకులు ముందుకు రావాలి”

**“గిరిజన కళలు సంస్కృతి సంప్రదాయాల గురించిన పరిశోధనలు జరగాల్సి ఉంది”**
**-గిరిజన సంక్షేమ సంఘం నాయకులు**



**పలమనేరు మేజర్ న్యూస్** ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలలో భాగంగా పలమనేరులో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించిన గిరిజన సంక్షేమ సంఘ నాయకులు పలమనేరు పాతపేట ఎస్టీ కాలనీలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించారు.


“జానపద సాహిత్యంలో ఎరుకల సంస్కృతి – భాషా, సాహిత్యాలు”అనే అంశం పైన ద్రావిడ విశ్వవిద్యాలయంలో పరిశోధన చేస్తున్న పరిశోధక విద్యార్థి సి.మునెయ్య కు గిరిజన సాహిత్యం కళలకు సంబంధించిన పుస్తకాలను గిరిజన సంఘ నేతలు అందజేసి, ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా సత్కరించారు. గిరిన కళలు సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన విషయాలు ,విశేషాలు చరిత్రలో మరుగున పడిపోకూడదని, రేపటి తరాలకు ఈ సంస్కృతిని అందజేయాల్సిన బాధ్యత ఈ తరం పైన ఉన్నదని ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం నాయకులు కె.వి .రమణ, సి.పి. ప్రకాష్ ,యువరాజ్, డాక్టర్ అరుణ్, పలమనేరు బాలాజీ,గ్రామీణ బ్యాంకు మేనేజర్ తిరుమలరావు, కౌన్సిలర్ కె.ఎం. నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత పలమనేరు బాలాజి కథల సంపుటి ఏకలవ్య కాలనీ సహా గిరిజన సాహిత్యానికి సంబంధించిన పలు విలువైన పుస్తకాలను యువ పరిశోధకుడికి వారు అందించారు. ఈ కార్యక్రమంలో మనోజ్, రాజేష్, సురేష్, నరేష్, బాలవర్ధి రాజు, కె.వి. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు చిట్టమూరు పిఏసిఎస్ చైర్మన్‌గా గుండుబోయిన కస్తూరయ్య యాదవ్ ప్రమాణ స్వీకారం

### కస్తూరయ్యకు తెలుగుదేశమే ప్రాణం.. గణపర్తి కుటుంబంపై ఎనలేని అభిమానం

### ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్న ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్,పలువురు ప్రముఖులు






**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** నమ్ముకున్న వారిని ఆపదలో ఆదుకుని,సరైన సమయంలో సముచిత స్థానం కల్పించి ట్రెండ్ సెట్ చేయడంలో గణపర్తి కుటుంబం ప్రశంసలు అందుకుంటోంది.కష్టపడ్డ వారికి చేసిందేమిటి అన్న ప్రశ్న వస్తే మాత్రం.. ఖచ్చితంగా ఈ ట్రెండ్ సెట్టర్ గణపర్తి కుటుంబ రాజకీయ వారసుడు కిషోర్ నాయుడు అనుకోవచ్చని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సరిగ్గా ఇదే నిజమయ్యేలా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సహకారంతో చిట్టమూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా గుండుబోయిన కస్తూరయ్యను ఎంపిక చేసి నేడు సోమవారం ఉదయం చిట్టమూరు పిఏసిఎస్ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.చైర్మన్ గా కస్తూరయ్యతో పాటు డైరెక్టర్లుగా గుణపాటి పాలెం గ్రామానికి చెందిన నరమాల రమణయ్య,ఆరూరుకు చెందిన కంటేపల్లి వెంకటరమణయ్య (దేవుడు)లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.కార్యకర్త నుండి పిఏసిఎస్ చైర్మన్ వరకు ఎదిగిన గుండుబోయిన కస్తూరయ్య రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీయే ప్రాణంగా, పసుపు జెండా నీడలో..గణపర్తి కుటుంబానికి నమ్మినబంటుగా,ఎనలేని అభిమానిగా కొనసాగుతున్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఆటుపోట్లకు గురైనా అలసిపోని ప్రయాణాన్ని కొనసాగిస్తూ మండల స్థాయి నాయకులలో ఒకరుగా రాణిస్తున్నారు.అంకితభావం,ప్రజా సేవ పట్ల తిరుగు లేని నిబద్ధతను ప్రదర్శించి,అందరికీ అందుబాటులో తిరుగులేని శక్తిగా ఎదిగారు. ఈశ్వరవాక పంచాయితీని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా నిలబెట్టడంలో ఒకరుగా సక్సెస్ సాధించారు. అభివృద్ధి,సమస్యలపై దృఢమైన దృష్టి,పనితీరుతో పార్టీ శ్రేణులకు అతీతంగా ఆయన గౌరవాన్ని సంపాదించుకున్నారు.తెలుగు దేశం పార్టీ కార్యకర్త నుండి బీసీ సెల్ మండల అధ్యక్షులుగా,బీసీ సెల్ గూడూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి అంచెలంచెలుగా ఎదిగిన కస్తూరయ్య పిఏసిఎస్ అధ్యక్ష పదవికి ఎన్నిక కావడం సముచిత స్థానమని పలువురు హర్షం వ్యక్తం చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఆది నుండి బీసీలకు ప్రాధాన్యం కల్పిస్తున్న తెలుగుదేశం పార్టీ మండల కేంద్రమైన చిట్టమూరు పిఏసిఎస్ అధ్యక్ష పదవిని బిసికి కట్టబెట్టి బీసీల పక్షపాతిగా మరోసారి రుజువు చేసిందని నాయకులు పలువురన్నారు.ప్రజలపై ప్రేమ. క్రియాశీలత రాజకీయాలలో నిత్య విద్యార్థిగా కస్తూరయ్య యాదవ్ రాజకీయాలలో ప్రతిభ, వక్తృత్వంసంస్థాగత నైపుణ్యాలతో రాణించాలని, మరింత మెరుగ్గా, ఉత్సాహవంతంగా పదవికి వన్నె తెచ్చేలా పనిచేయాలని పలువురు ఆకాంక్షించారు.

### రేపు ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని జయప్రదం చేయండి:గణపర్తి కిషోర్ నాయుడు

చిట్టమూరు పిఏసిఎస్ చైర్మన్ గా గుండుయిన కస్తూరయ్య సోమవారం ఉదయం 10 గంటలకు కార్యాలయ ఆవరణంలో నిర్వహించనున్న ప్రమాణ స్వీకారం మహోత్సవానికి ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పిలుపునిచ్చారు.ప్రమాణ స్వీకార మహోత్సవానికి స్థానిక శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్,పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు కూడా తెలిపారు.

### పదవి కట్టబెట్టిన ఎమ్మెల్యే పాశం సునీల్‌కు రుణపడి ఉంటా: గుండుబోయిన కస్తూరయ్య

తనపై నమ్మకంతో చిట్టమూరు పిఏసిఎస్ అధ్యక్షులుగా ఎంపిక చేసిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్,పార్టీ మండల అధ్యక్షులు గణపర్తికిషోర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ కుటుంబానికి రుణపడి ఉంటానని, పదవికి వన్నెతెచ్చేలా పనిచేస్తానని గుండుబోయిన కస్తూరయ్య మేజర్‌న్యూస్‌కు తెలిపారు.

# దళిత యువకుడుపై దాడి అమానుషం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దళిత యువకుడు పై దాడి అమానుషం అని రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ అన్నారు. ఆదివారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముల్లంగి వెంకటరమణ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే భూమా కరుణాకర్ రెడ్డి, అయన తనయుడు భూమా అభినయ్ రెడ్డి ల ప్రధాన అనుచరుడు తిరుపతి వైసిపి సోషల్ మీడియా ఇంచార్జ్ అనిల్ కుమార్ రెడ్డి అతని స్నేహితులు పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలానికి చెందిన దళిత యువకుడు పవన్ కుమార్ ను తమ వద్ద అద్దెకు తీసుకున్న వాహనానికి సంబంధించిన నగదును ఇవ్వలేదని తిరుపతి నగరంలోని వారి కార్యాలయంలో నిర్బంధించి అత్యంత దారుణంగా కొట్టడంతో పాటు హింసించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసిపి పార్టీ ఏనాడు దళితుల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని, తమ స్వలాభం కోసం, వారు చేసే అక్రమ వ్యాపారాలకు అనుకూలంగా కొంతమంది దళితులను ఉపయోగించుకుని తమ కార్యక్రమాలను చక్క పెట్టుకున్నారే తప్ప దళితుల అభివృద్ధికి ఏనాడూ తోడ్పడలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ అశోక్జిల్లా, టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్ నియోజక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజా, 20వ డివిజన్ కార్పొరేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెల్తున్న రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో పుత్తూరు చెందిన వేదవ్యాస వారి కుటుంబ సభ్యులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్‌కుమార్ భక్తులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ శిలాఫలకం ఆవిష్కరణ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజుపల్లి గ్రామంలో ఆదివారం అంబేద్కర్ శిలాఫలకాన్ని మాల మహానాడు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. శిలాఫలకం ఆవిష్కరించడానికి రాజు పల్లి గ్రామ నివాసి బాలరెడ్డి తన సొంత స్థలం ఇవ్వడం జరిగిందని దీంతో గ్రామంలో అంబేద్కర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి అశోక్, మండల అధ్యక్షుడు మంజునాథ్, ప్రచార కార్యదర్శి తిప్పయ్య, కార్యదర్శి రామచంద్ర ,మండల్ యువత అధ్యక్షులు వెంకటేష్, దాసినంపల్లి శివయ్య, అప్పనపల్లి మునిరత్నం, బెరపల్లి జయరాం, జయప్ప, ఎల్లప్ప మరియు ప్రజా సంఘ నాయకులు మరియు రాజు పల్లి పంచాయతీ దళిత కుటుంబ సభ్యులు, టిడిపి పంచాయతీ ప్రెసిడెంట్ మంజునాథరెడ్డి, భాను ప్రతాప్ రెడ్డి రాజేష్ రెడ్డి , కుమార్ రెడ్డి,చందు మోహన్ రెడ్డి, నాగరాజ, అంజప్ప, శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమాజ హితం కోసం నిలబడేది కమ్యూనిస్టులే

### పార్టీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలి
### సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ



**నగరి, మేజర్ న్యూస్:** సమాజ హితం కోసం నిలబడేది కమ్యూనిస్టులే అన్నారు. అలాంటి పార్టీ నీ బలోపేతం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉంది అన్నారు. సిపిఐ చిత్తూరు జిల్లా 24 వ మహాసభలలో భాగంగా రెండవ రోజు ప్రతినిధుల మహాసభ నగరి లోని వసుమతి దేవి ప్రాంగణం లో కోదండయ్య, విజయ గౌరీ, ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది. ప్రతినిధుల మహాసభలు ప్రారంభ సూచికగా పార్టీ సీనియర్ నాయకులు వేలన్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ టి.జనార్ధన్ గత మహాసభల నుండి నేటి వరకు మృతి చెందిన అమరులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కే నారాయణ మాట్లాడుతూ చిత్తూరులో రౌడీలను తరిమి కొట్టిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. పార్టీ కోసం తొలితరం నేతలు చేసిన త్యాగాలను కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రాణం ఉన్నంత వరకు పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడాలి అని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలకు చిత్తూరు జిల్లా నుండి వేలాది మంది తరలి వచ్చి ర్యాలీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు. మూడు రోజుల పాటు జరిగే ప్రతినిధుల సభలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులను చర్చించి తీర్మానాలు, భవిష్యత్తు కార్యాచరణ చేయనున్నామని తెలియచేశారు. గతంలో కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, వైసిపిపై పోరాటం సాగించామని చెప్పారు. నేడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు గత ప్రభుత్వానికి ఏమి తేడా లేకుండా పరిపాలన సాగిస్తున్నారు అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఖజానా ఖాళీ అని చేతులు ఎత్తివేయడం చంద్ర బాబు దివాలకోరూ రాజకీయాలు నిదర్శనం అన్నారు. పి 4 పథకంతో పేదరికాన్ని పారదోలే ఆలోచన కంటే వారికి ఉపాధి అవకాశాలు కల్పించి వారికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు, శివారెడ్డి మాట్లాడుతూ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పార్టీని గ్రామీణ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. చిత్తూరు జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరించిన వేలన్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశాము అన్నారు. నగరి నియోజకవర్గంలో వివిధ ఫ్యాక్టరీ లలో కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి వారి సమస్యల పై పోరాటం సాగించామని చెప్పారు. జెండా ఆవిష్కరణ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజన్ కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ గుర్రప్ప, హరిబాబు, దప్పుసూరి ఆలపించిన విప్లవ గేయాలు ప్రతినిధులను ఉత్సాహపరిచాయి.

# ఇంటి ఇంటికి బిజెపి నేత మాధవన్ సారథ్యం యాత్ర కరపత్రాలు పంపిణీ

### బిజెపి నేత మేడారం సుబ్రహ్మణ్యం రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారథ్యం యాత్ర సభను విజయవంతం చేయడం కోసం జిల్లా ఉపాధ్యక్షులు, రేణిగుంట మండల ఇంచార్జీ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, అధ్యక్షులు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి మరియు మాజీ అధ్యక్షురాలు జీపాలెం తేజోవతిల నాయకత్వంలో రేణిగుంట మండలం నందు వివిధ ప్రాంతాల్లో ఇంటి ఇంటికి వెళ్లి సారథ్యం కరపత్రాలను ఇచ్చి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులను వ్యక్తంగా కలసి ఆప్యాయతగా ఆహ్వానం చేయడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షులు పోకల వంశీ నాగేంద్ర మాధవ్ సారథ్యం ర్యాలీ,సభను విజయవంతం చేయాలని పేరుపేరునా ఆహ్వానం పలకడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, జీపాలెం తేజోవతి, జీపాలెం కృష్ణా రెడ్డి, కండ్రిగ యాతీంద్ర రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** సారథ్యం పర్యటనలో బాగంగా రాయచోటిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివి ఎన్ మాధవ్ కు రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదములు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువమోర్చా అధ్యక్షులు తానికొండ్ల భరత్ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి సిద్దు రాయల్, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ గిరిదర్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## తంగేళ్లపాలెం సింగల్ విండో చైర్మన్ గా బీమాల భాస్కర్.

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం సింగిల్ విందో చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తొట్టంబేడు గ్రామానికి చెందిన భీమాల్ భాస్కర్ ముదిరాజ్ ఎన్నిక కావడం జరిగింది. వారికి తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ పరుశురామేశ్వర సేవలో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మంత్రి డి. సునీల్

**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలిసిన శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానంనకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కార్మికుల శాఖ మంత్రి డి. సునీల్ కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారిని ఆలయ మర్యాదలతో ఆలయ కార్యనిర్వహణ అధికారి రామచంద్రారెడ్డి స్వాగతం పలికి, స్వామి వారి విశిష్టతను తెలియజేసి, స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం మంత్రివారిని స్వామివారి కండవాతో సత్కరించి, వేద పండితులు చేత ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి రామచంద్ర రెడ్డి, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పౌల్ట్రీ నిర్మాణంలో దాగుడుమూతలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్:** మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఉన్న మన్నేముత్తూరు చెరువు భూములను ఆక్రమించి ప్రభుత్వ అనుమతులు లేకుండా చేపడుతున్న పౌల్ట్రీ నిర్మాణ పనుల మాటన అధికార పార్టీ నేతల దాగుడు మూతలు ఏమిటి?. ఒకప్పుడు పౌల్ట్రీ నిర్మాణం కోసం స్థానిక టిడిపి నాయకులే దగ్గరుండి భూములు కొనుగోలు చేయించి, వేల టన్నుల చెరువు మట్టి అక్రమ తవ్వకాలు చేపట్టి భూ లెవలింగ్ పనులు చేయించినప్పుడు పౌల్ట్రీ యాజమాన్యం నుండి ఎంత డిమాండ్ చేశారు? ఏ స్థాయిలో జేబులు నింపుకున్నారు? ఇప్పుడు ఏకంగా తిరుగుబాటు ఎందుకు చేస్తున్నారు? గ్రామస్తుల కళ్ళు కప్పి పౌల్ట్రీ నిర్మాణం వెనుక అధికార పార్టీ పెద్దలు చేస్తున్న చదరంగం ఏమిటి?. తిరుపతికి చెందిన ఓపారిశ్రామికవేత్త చిల్లకూరు గ్రామం మన్నేముత్తూరు చెరువు సమీపంలో కొంతమేర పట్టా భూములను కొనుగోలు చేసి పౌల్ట్రీ నిర్మాణం చేస్తున్నారు. అయితే పౌల్ట్రీ నిర్మాణం కోసం భూములు కొనుగోలు ప్రారంభం నుంచి గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు కొందరు లక్షలు ముడుపులు తీసుకుని యాజమాన్యానికి అండదండలు మెండుగా కురిపించి అందుకున్నంత వరకు దోచుకుని యాజమాన్యానికి అండగా నిలిచినట్లు తెలుస్తుంది. అయితే అధికార పార్టీ నాయకులు ఆశించిన స్థాయిలో పూర్తిగా అందకపోవడంతో పౌల్ట్రీ



యాజమాన్యంపై తిరుగుబాటు ధోరణితో గ్రామ ప్రయోజనాల నిమిత్తం అంటూ ఎదురుదాడికి దిగినట్లు తెలుస్తుంది. గ్రామంలో రామ మందిర నిర్మాణం కోసం ఒకరు పది లక్షలు డిమాండ్ చేస్తుంటే, హరిజనవాడలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కోసం మరో 10 లక్షలు అంటూ ఇంకొకరు డిమాండ్ చేస్తున్నారు.

అభివృద్ధి మాటున అధికార పార్టీ నేతలు చేస్తున్న దాదాగిరి పోలీస్ స్టేషన్ వరకు చేరుకుంది. 15 ఏళ్లు కిందట మాజీ సర్పంచ్ బసివిరెడ్డి వెంకట శేషారెడ్డి రైతుల ప్రయోజనాల నిమిత్తం చెరువులో సాగునీటికి ఇబ్బందులు లేకుండా సిమెంట్ పైపులు వేసి తాత్కాలికంగా రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం పౌల్ట్రీ నిర్మాణ పనులు చేస్తుండడం వల్ల తాత్కాలిక రోడ్డును మరింత అభివృద్ధి చేసి అటు రైతులు ఇటు పౌల్ట్రీ యాజమాన్యం వినియోగించుకుంటున్నారు. అయితే నీటిపారుదల శాఖ నిబంధనలకు విరుద్ధంగా చెరువులో అక్రమంగా గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేయడం అన్యాయమంటూ అధికార పార్టీ నేతలు గగ్గోలు పెట్టడం వెనుక దాగి ఉన్న ఆంతర్యం ఏమిటి?. చిల్లకూరు, వడ్డీ పాలెం గ్రామాలకు అత్యంత సమీపంలో పౌల్ట్రీ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో గాలి, నీటి కాలుష్యం ఏర్పడి మూగజీవాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ముప్పు పొంచి ఉన్నప్పటికీ తొలినాళ్లలో పౌల్ట్రీ యాజమాన్యంకు అధికార పార్టీ నేతలు అండగా ఎందుకు నిలిచారు అనే విషయమై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో పరిశీలించి చిల్లకూరు వడ్డీ పాలెం గ్రామాల ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గట్టి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# పలు శుభకార్యాలలో అంజూరు తారక శ్రీనివాసులు





**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు సభ్యురాలు పాలమంగళం నీలా పాలమంగళం రవి కుమారుడు నిశ్చితార్థం వేడుకలలో నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు ఆకాష్ రెడ్డి, స్వర్ణ మూర్తి, శ్రీహరి సురేష్, కంట ఉదయ్ కుమార్, మొగరాల గణేష్, వల్లం గోపి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పట్టణం సొట్ట సుకుమార్ కుమారుడు నిశ్చితార్థం వేడుకలలో నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో స్వర్ణ మూర్తి,, కంట ఉదయ్ కుమార్, మొగరాల గణేష్ , ప్రసాద్, ఈశ్వర్ సాయి, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## 14న మండల సర్వసభ్య సమావేశం

**రొంపిచెర్ల–మేజర్ న్యూస్:** ఈనెల 14వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సమావే శం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ అభివృద్ధి పనులపై నివేదికల ప్రతులను తీసుకొని రావాలని కోరారు. అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

# ఘనంగా వైసిపి నాయకుడు శ్యామ్ రాజ్ జన్మదిన వేడుకలు

### సామ్రాజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైసీపీ ఇన్చార్జ్ ..కృపా లక్ష్మి

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎస్ ఆర్ పురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్జ రాజ్ జన్మదిన వేడుకలు కొత్తపల్లి మిట్ట లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ఆర్ పురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సామ్ రాజ్ జన్మదిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగాధర్ నెల్లూరు నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కృపా లక్ష్మి పాల్గొన్నారు కొత్తపల్లి మిట్ట వైయస్సార్ విగ్రహం వద్ద సామ్రాజ్ జన్మదిన భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు అలాగే సామ్రాజ్ జన్మదిన వేడుకలను



కొత్తపల్లి మిట్ట నుంచి సంత వరకు భారీ బాణసంచా పేలుస్తూ బ్యాండ్ వాయిద్యాల నడుమ కృపా లక్ష్మి ర్యాలీగా వెళ్తూ వివిధ డాన్స్ చేస్తూ సంబరాలు నిర్వహించారు కొత్తపల్లి మీట్ట పురవీధుల్లో భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్ములు అని కృపాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాఉపాధ్యక్షుడు గురవ రెడ్డి,విజయ బాబు, స్కైలా రెడ్డి కుప్పయ్యా,జనార్ధన్,గోపి, కాలప్ప,అశోక్ రెడ్డి, దేవరాజులు రెడ్డి,సుదర్శన్,జీడీ నెల్లూరు డిల్లి, నగా,శేషాద్రి,కిరణ్, ఎసురాత్నం,ధరణి,అరుణ్,సుజిత్, శ్యామ్ సేన్,మాధవ,కొత్తపల్లి యూత్ పాల్గొన్నారు.

# పెన్షనర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**పలమనేరు మేజర్ న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న3 లక్షల 86 వేలమంది పెన్షనర్లు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి గురు రాజారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక నార్త్ పాఠశాలలో పలమనేరు నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి గురు రాజారావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లుతో పాటు ప్రవేశపెట్టిన వ్యాలిడేషన్ అమౌంట్ మెంట్ రద్దు చేయాలని ఈ సవరణ అమలులోకి వస్తే కోట్లాదిమంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్రంలో ఎనిమిదవ పే కమిషన్ రాష్ట్రంలో 12వ పే కమిషన్ వెంటనే నియమించాలని తక్షణమే ఐఆర్ ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం జూలై2018 నుండి జూలై



2023 వరకు చెల్లించవలసిన 8 విడతల డిఆర్ బకాయిలు పిఆర్సి బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. దానితో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రివర్యులు మంజూరు చేసిన అడిషనల్ క్వాంటమ్ పెన్షన్ 70 సంవత్సరాలకు 10 శాతం 75 సంవత్సరాలకు 15 శాతం మంజూరు చేస్తే ప్రస్తుత ఉత్తర్వులను పునరుద్ధరించాలన్నారు. ఈహెచ్ఎస్ పథకానికి ప్రతి ఉద్యోగి పెన్షన్ ప్రతి నెల రూ225, రూ300 రూపాయలు ప్రభుత్వ ఖజానాలో జమ చేసిన ఫలితం శూన్యమన్నారు. కావున ముఖ్యమంత్రివర్యులు పెన్షనర్ల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గౌస్,కృష్ణమూర్తి, మోహన్ గౌడు, గురు స్వామి నాయుడు, అంజప్ప,అక్బర్ బాషా, రెడ్డమ్మ, సుబ్రహ్మణ్యం, వినాయక, పురుషోత్తం,నిజామ్ సాబ్, చక్రపాణి శెట్టి, చెంగులయ్య, మస్తాన్ పాల్గొన్నారు.

# ప్రేక్షకులను భీతావహులను చేసిన భీమ దుర్యోధనుల యుద్ధం

**గంగ మడుగు నుంచి బలవంతంగా దుర్యోధనున్ని ఈడ్చుకొచ్చిన భీముడు**

**గోవింద నామస్మరణలతో భక్తుల అగ్ని గుండ ప్రవేశం**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండలంలోని ఎన్ఆర్ కమ్మపల్లిలో నిర్వహిస్తున్న 59వ మహాభారత ఉత్సవాలలో ఆఖరి రోజైన ఆదివారం భీమ దుర్యోధన మధ్య సాగిన యుద్ధం ప్రేక్షకులను భీతావహులను చేసింది. కురుక్షేత్ర మహాసంగ్రామం లో నూరు మంది సోదరులను భీష్మ ద్రోణ కృప అశ్వర్ధామ సోమదత్త,ఘటోత్కజా అభిమన్య, శకుని శల్యుడు వంటి యోధానయోధులు ఎందరో వీరస్వర్గం అలంకరించారు. కౌరవుల 11 అక్షౌహినిల సైన్యం, పాండవుల 7 అక్షోహిల సైన్యం యుద్ధంలో మృతి చెందారు. రారాజు దుర్యోధన చక్రవర్తి ఎవరు దిక్కు లేకపోవడంతో జలస్తంభన విద్యతో గంగమడుగులో దాగాడు. సర్వాంతర్యామి అయిన శ్రీకృష్ణ భగవానుడు గంగమడుగులో దాగి ఉన్న దుర్యోధనుని తన దివ్య దృష్టితో కనిపెట్టాడు. భీమున్ని గంగ మడుగు వద్దకు తీసుకొని వెళ్లి పరుష పదాలతో దుర్యోధనున్ని భీముడి ద్వారా రెచ్చగొట్టించాడు. సహజంగా ఆత్మాభిమానశీలుడైన దుర్యోధనుడు గంగమడుగు నుంచి వెలుపలికి వచ్చి భీముడితో యుద్ధం చేయటం, శ్రీకృష్ణుడి సైకతో భీముడు దుర్యోధనుడి తడపైన కొట్టటం ఒక్కసారిగా దుర్యోధనుడు ఆహా రావాలు చేస్తూ కుప్పకూలిపోవడం దుర్యోధనుడి రక్తాన్ని భీముడు చేతితో తీసి ద్రౌపతి కురులకు రాయటం వంటి సన్నివేశలను భీమా దుర్యోధన పాత్రధారులు కండ్లకు కట్టే విధంగా ప్రదర్శించి ప్రేక్షకులను భీతావహులను చేశారు. దుర్యోధన వధ కార్యక్రమానికి ఎన్ఆర్‌కమ్మపల్లి గ్రామానికి చెందిన వట్టికొండ చంద్రశేఖర్‌నాయుడు శ్యామలమ్మ కుటుంబ సభ్యులు శేఖర్,వెంకటేష్ లు ఉభయదారులుగా వ్యవహరించారు. హరికథ భాగవతారిణ జ్యోష్ణ స్వర్గ రోహపర్వాన్ని చక్కగా గానం చేసి వినిపించారు. కురుక్షేత్ర సంగ్రామంలో అసువులు బాసిన కౌరవులకు పాండవ పక్షంలోని వీరులకు స్వర్గ ప్రాప్తి కలగటానికి ధర్మరాజుతోపాటు పాండవులు పిండ ప్రధానం చేయటం వంటి ఘట్టాలను రాగయుక్తంగా ఆలాపించారు.

**గోవింద నామస్మరణలతో భక్తుల అగ్నిగుండ ప్రవేశం**

కంకణదారులైన భక్తులు చన్నీటిలో స్నానమాచరించి పసుపు కుంకుమలతో పూజించుకుని పూలమాలలు ధరించి వేప మండల చేతబట్టుకుని గోవింద నామస్మనాలతో అగ్నిగుండ ప్రవేశం చేశారు ముందుగా ప్రధాన అర్చకులు హరి ఆచారి అర్చకులు అరవింద ఆచారి అగ్నిగుండం చుట్టూ ప్రదక్షణ చేసి అగ్గిగుండంలో మల్లెపూల బంతిని విసిరి చేతితో తీసుకొని అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు అనంతరం వందలాదిమంది కంకణ దారులైన భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు శుక్రవారం నాడు అమ్మవారి మహిమతో నిలబెట్టిన అలుగు ప్రధాన అర్చకులు వారి చేతిలో పడటంతో అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం ముగిసింది.

అగ్నిగుండ ప్రవేశానికి దివంగత అర్చకులు బ్రహ్మశ్రీ వెంకటరత్నమాచారి, లలితమ్మ కుటుంబ సభ్యులు ప్రధాన అర్చకులైన హరి ఆచారి దేవి భార్గవి, మురళి మోహన్ దేవి, గౌరి లోకేష్ రామ్మూర్తి ఆచారి, జమున అరవింద్, కవిత, అపర్ణ, రాకేష్‌లు ఉభయ దారులుగా వ్యవహరించారు. మూడు పూటల పుల్లమ నాయుడు కండిగ్రకు చెందిన నేమాని సుబ్బరామా నాయుడు,వనజమ్మ కుటుంబ సభ్యులు నాగేశ్వరరావు, రామారావు లావణ్యలు భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఆ ఆలయ ఆవరణలో నెత్త కుప్పం శశిధర్ షామ్యాన సప్లయర్స్ వారు షామ్యాన సౌకర్యం ఏర్పాటు చేశారు. మహాభారత ఉత్సవాలు జరిగినన్ని రోజులు దొర ప్లాస్టిక్ యాజమాన్యం మాజీ ఎంపీపీ తానికొండ కేశవులు నాయుడు తాగునీటికి గ్లాసులను సరపరా చేశారు. ఆలయ ధర్మకర్త రమేష్, రవికుమార్ గ్రామ పెద్దలు మహాభారత ఉత్సవాల కార్య నిర్వాహణ గ్రామాల ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాటు చేశారు.

## విద్యార్థులకు జాతీయస్థాయి తెలుగు భాషా పోటీలు

**పలమనేరు మేజర్ న్యూస్** రానున్న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల స్థాయి విద్యార్థులకు జాతీయస్థాయి తెలుగు భాషా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసి నాదం నాయుడు తెలిపారు తెలుగు అమృత భాష అనే అంశం మీద రెండు పేజీలు మించని వ్యాసం రాసి ఈనెల 20వ తేదీ లోపల పి తులసీనాదం నాయుడు కళామందిరం గంగవరం పలమనేరు 51 74 0 8 చిరునామాకు ప్రభుత్వ తపాలా ద్వారా మాత్రమే పంపాలన్నారు అలాగే 100కు పైగా పద్యాలు చెప్పగలిగే పిల్లలు తమ పేర్లను9346249011 నెంబర్కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలన్నారు.



## రెండు జట్లను విజేతలుగా ప్రకటించారు



**పలమనేరు మేజర్‌న్యూస్** ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 3 నందు పలమనేరు, శాంతిపురం జట్లు సంయుక్త విజేతగా నిలబడ్డాయి. పదికి పైగా టీములు పాల్గొన్న ఈ టోర్నమెంట్లు వీరు ఫైనల్ కు చేరుకున్నారు. ఫైనల్ నందు సంయుక్తంగా విజేతలుగా నిలవడం జరిగింది. వారికి ప్రైజ్ మణితో పాటు ట్రోఫీలను ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి నాథ్, క్రికెట్ అసోసియేషన్ సంఘం ప్రెసిడెంట్ రంజిత్,టీచర్ సుబ్రహ్మణ్యం, కన్వీనర్లు రామరాజు, జఫ్రుల్ల, సాయి బంగారం, రంగనాథ్ విజేతలకు అందజేయడం జరిగిందన్నారు.

## పులిచెర్ల ఎంపీడీఓ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో రొంపిచెర్ల, పులిచెర్ల మండలాల ప్రజల కోసం కలెక్టర్ సుమిత్ కుమార్ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అమరనాథ్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు అందరూ హాజరవుతారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైభవంగా పాపానాయుడుపేట అగ్నిగుండ మహోత్సవం

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం పాపా నాయుడుపేట గ్రామం ద్రౌపదీ సమేత ధర్మరాజు స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆదివారం అగ్ని గుండ ప్రవేశం అంగరంగ వైభవంగా జరిగింది. మహిళలు అగ్ని స్నానం ఆచరించారు. విశేష సంఖ్యలో చుట్టు పక్కల ఉన్నటువంటి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏర్పేడు పోలీస్ స్టేషన్ సీఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవంలో ఎలాంటి ఆవాంఛనీయ కార్యక్రమాలకి తావులేకుండా పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## సింగిల్ విండో చైర్మన్‌గా బతిరెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:**

కాపు గున్నేరి సహకార పరపతి సంఘం చైర్మన్‌గా వి.బత్తిరెడ్డి ఎంపికయ్యారు. శ్రీకాళహస్తి మండలం చల్లపాలెం గ్రామానికి చెందిన బత్తిరెడ్డి తెలుగుదేశం నాయకులుగా కొనసాగుతున్నారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ ఆయనను సింగిల్ విండో చైర్మన్గా నియమించింది. ఈమేరకు ఆదివారం నియామక పత్రం విడుదల అయింది.

### కల్యాణం కమనీయం

## వైభవంగా అన్నపూర్ణాదేవి నీలకంఠేశ్వర్ల కల్యాణోత్సవం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం అనుబంధంగా ఓరందరులో వెలసిన అన్నపూర్ణాదేవి సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో ఆదివారం కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. శ్రీకాళహస్తీశ్వర ఆలయం ఈవో బాపిరెడ్డి దంపతులు కళ్యాణోత్సవానికి సాంప్రదాయ బద్ధంగా పట్టు వస్త్రాలను తీసుకెళ్లి సమర్పించారు. దివ్యాలంకృత శోభితులైన స్వామి ఉత్సవమునపానికి చేర్చారు. వేద పండితుల వేదమంత్రాలు నడుమ నడుమ కళ్యాణం కమనీయంగా జరిపించారు. అనంతరం స్వామి అమ్మ వాళ్లకు గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని కనులారా తిలకించి పరవశించారు.



